VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

702909

నంపుటి 18 నంచిక 261] విజయవాడ 26—12—1968 గురువారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు ఆదివారం నంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44-00	రు 58-00
6 నెలలకు	రు. 22 00	రు 29-00
3 నెలలకు	రు. 11-25	రు. 14-50
1 నెలకు	రు. 3-75	రు. 5-00

జపాన్ రోడ్డు ప్రమాదాల్లో 13,905 మంది మృతి

టోక్యో, డిసెంబరు 25

జపాన్‌లో ఈ సంవత్సరం జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 13,905 మంది చనిపోయినట్లు, 1966 లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 13,904 మంది చనిపోయినట్లు జపాన్ నేషనల్ పోలీసు ఏజెన్సీ నేడు తెలియజేసింది.

భువి నుండి భువికి అపోలో-8 తిరుగు ప్రయాణం ప్రారంభం

చంద్రునిచుట్టూ 10 పర్యాయాలు పరిభ్రమణానంతరం జయప్రదంగా రాకెట్ ప్రయోగం

2,32,000 మైళ్ల ప్రయాణాన్ని ముగించుకొని శుక్రవారం రాత్రి 9.21 గంటలకు భువికి చేరిక

కేప్ కెన్నెడీ, డిసెంబరు 25

విశ్వాంతరాళయానంలో వినూత్న అధ్యాయాన్ని సృష్టించిన అపోలో-8 అంతరిక్ష నౌక చోదకులు ఫ్రాంక్ బోర్మన్, జేమ్స్ లోవెల్, విలియం ఆండర్స్ లతోనిర్ణీతకాలంలో చంద్రమండలంచుట్టూ 10 పర్యాయాలు కక్ష్యలో పరిభ్రమించి, తిరిగి జయప్రదంగా భూలోకంవైపు పయనాన్ని ఆరంభించింది.

చంద్ర మండల ఆకర్షణ శక్తి నుండి విడివడి నౌక గమనాన్ని భూలోకం వైపుకు మరలించడానికి ఉద్దేశించిన రాకెట్ విజయవంతంగా ప్రేల్చబడింది. భారతీయ కాలమానం ప్రకారం నేటి ఉదయం 11-40 గంటలకు 20,500 పౌండ్ల పీడనా శక్తి గల ఆ రాకెట్‌ను కల్నల్ ఫ్రాంక్ బోర్మన్ ప్రేల్చారు.

చంద్ర మండలం చుట్టూ 10 వ పరిభ్రమణం జరుగుతున్న సమయంలో నౌక భూమి వైపుకు కదిలించని చంద్రగోళం వైపుకు వెళ్లినపుడు, కక్ష్యనుండి తప్పించే ఈ ప్రయత్నం జరిగింది. ఆ సమయంలో భూమితో పూర్తిగా వార్తా సంబంధాలు తెగిపోయాయి.

చంద్రుని వెనుకవైపుకు అపోలో అదృశ్యం కావడంతో భారతీయ కాలమానం ప్రకారం 11 గంటల 12 నిమిషాలకు రేడియో సంబంధాలు తెగిపోయాయి.

క్రైస్తవులకు పర్వదినమయిన క్రిస్మస్ పండుగ సందర్భంగా తమ చారిత్రాత్మకమైన పరిభ్రమణాను ముగించుకొని వారు భూగోళం దిశగా పయనాన్ని ప్రారంభించారు.

60 మైళ్ళ చేరువనుండి చంద్రమండలాన్ని తిలకించిన తొలి మానవులు వీరే. చంద్రునిచుట్టూ పరిభ్రమణలో 20 గంటలు గడిపారు.

ఈరాకెట్ ప్రేల్చబడిన సమయంలో చంద్రమండలానికి 63.2-58 8 మైళ్ళ దూరంలో అపోలో పరిభ్రమిస్తున్నది. చంద్రుని స్థితి తూర్పున 173.51 డిగ్రీలలోను, దక్షిణాన 0.29 డిగ్రీలలోను వుంది.

భూమినుండి 69 గంటల ప్రయాణం తదుపరి చోదకులను చంద్రమండల కక్ష్యలో వుంచడానికి ఉద్దేశించిన ఇంజను విజయవంతంగా ప్రేలినట్లయితేనూ సౌర కక్ష్యలో చిక్కుకొని, వారి వద్దగల ప్రాణవాయువు అయిపోగానే మృతిచెంది వుండేవారు. అంతా సవ్యంగా, శాస్త్రజ్ఞుల ముందుగా అనుకున్న ప్రకారం జరిగింది. భువికి తిరుగు ప్రయాణం అనుకున్న ప్రకారమే జరిగితే శుక్రవారం భారతీయ కాలమానం ప్రకారం రాత్రి 9-27 గంటలకు వారు పసిఫిక్ సముద్రంలో దిగుతారు.

వార్తాసంబంధాలు పునః ప్రారంభమై విజయవంతంగా రాకెట్ ప్రేల్చడం జరిగిందన్న వార్త చేరగానే అంతవరకు కంట్రోల్ కేంద్రంలో అలముకొనివున్న ఆతృత, భీతి మటుమాయమై ఒక్కమారు సంతోష వాతావరణం వ్యాపించింది.

వారు భూలోకానికి తిరుగు ప్రయాణం ప్రారంభించినపుడు వారికి భూమి 2 లక్షల 32 వేల మైళ్ళ దూరంలోవుంది.

అంతరిక్షనౌక నేరుగా ప్రయాణించనందున అంతరమించిన దూరాన్నే ప్రయాణించవలసి వుంటుంది.

అంతకుముందు వారు భువికి తిరుగు ప్రయాణ సన్నాహాలుచేస్తూ, భూమిపై నున్న వారందరికీ క్రిస్మస్ శుభాకాంక్షల సందేశాలను పంపారు.

ప్రయోగపరిశీలన గురించి తమ తుది అంచనా యిచ్చేముందుగా రాకెట్ ప్రేలుడుకు సంబంధించిన పేపరికార్డును పరిశీలిస్తున్నామని మిషన్ కంట్రోలర్ తెలిపారు.

భూమికి, అపోలో సిబ్బందికి మధ్య సంభాషణల మార్పిడి కేవలం అంతెలు సాంకేతిక సమాచారానికి సంబంధించినవి.

రాకెట్ ప్రేలుడు 3 నిమిషాలు 23 సెకండ్ల పాటు జరిగినట్లు ప్రాథమిక అధికారి అంచనాలు తెలుపుతున్నవి. ఇది అంచనా వేసిన వ్యవధి కన్నా 6 సెకండ్లు అధికం.

"ఇది చాలా చాలా అద్భుతకరమైన ప్రయాణం" అని ఒక చోదకుడు అన్నాడు. ఆయన భూమిపై నున్నవారందరికీ కృతజ్ఞతలు తెలిపాడు.

అంతరిక్ష నౌక భూమివైపుకు ప్రయాణాన్ని ప్రారంభించినకొంది వార్తా సంబంధాలు గణనీయంగా మెరుగుపడినవి.

రాకెట్ ప్రేలుడు 2 నిముషాల 27 సెకండ్లు జరిగినట్లు మాత్రమే చోదకులు చెప్పినట్లుగా పరిశీలకులు తొలుత భావించారు. అయితే 3.23 సెకండ్ల పాటు జరిగినట్లు ప్రయోగ కేంద్ర అధికారులు తెలిపారు.

ఈ ప్రేలుడువల్ల అంతరిక్షనౌక భూమి దిక్కుగా సరియైన కక్ష్యలో ప్రవేశపెట్టబడినట్లు అధికారులు అభివర్ణించారు

అపోలో-8 చోదకులు దినమంతా భువికి దిగడం ప్రారంభించినాక అపోలో-8 చంద్ర మండలానికి 2,802 మైళ్ళ దూరంలో ప్రయాణిస్తున్నది. సెకండుకు 3,050 మైళ్ళ వేగంతో ప్రయాణిస్తున్నది. ఈ విషయాన్ని రోదసీ అధికారులు నేటి మధ్యాహ్నం భారత కాలమాన ప్రకారం 12.38 గంటలకు ప్రకటించారు.

రాకెట్ యంత్రాన్ని ప్రేల్చిన తరువాత అపోలో బరువు 32,180 పౌండ్లు ఉన్నది.

చోదకులు వరుసగా రోదసీయాత్ర విన్యాసాలు జరిపిన అనంతరం, విశ్రాంతి తీసుకోబోతున్నామని తెలియజేశారు.

చంద్రమండలంలో లావా శిలలు

చంద్రమండలంలో తనకు నల్లటి ప్రదేశం కనిపించిందని, అది చాలకాలం నాటి లావా ప్రవాహంలాగ ఉన్నదని ఒక దశలో అపోలో చోదకులలో ఒకరైన విలియం ఆండర్స్ తెలిపారు.

చంద్రమండలం మైళ్ళకుమైళ్ళ పర్యంతం అగ్నిపర్వతాలు ద్రద్దలవగా ఉద్గమించిన లావా ఘనీభవిస్తున్న దశలో నున్నట్లుగా రాతి ప్రదేశం లాగా కనిపిస్తున్నదని ఆయన వర్ణించారు.

చంద్రమండలం ఉపరితలంపై సూర్య కిరణాల ప్రసార ప్రభావం ఉండటం వలన లక్షణాలను కనుగొనడం కష్టమవుతున్నదని చోదకులు తెలియచేశారు.

చంద్రమండలం మలుపు చేరుకునే సరికి చీకటి, వెలుగుల మధ్య మార్గంకనిపించింది. అక్కడ ఆ ప్రదేశాన్ని చూడటంనుకవైంది.

పోప్‌పాల్ సందేశం

టారెంటో, డిసెంబరు 25

గత ఆదివారం నుంచి అపోలో 8 చోదకులకు పోప్‌పాల్ మూడుసార్లు అభినందనలు తెలిపారు.

దక్షిణ ఇటలీలోని ఒక పట్టణంలో పోప్ పాల్ క్రిస్మస్ సభలో ప్రసంగిస్తూ చంద్ర మండలం దాపుకి వెళ్ళిన మానవుని ధైర్య సాహసాలను అభినందించారు.

మానవుని తెలివితేటలు, కార్యసాధన విస్తృతంచేసిన మార్గదర్శకులను గౌరవించాలని అన్నారు.

ఆకాశవాణి ప్రసారం

న్యూఢిల్లీ, డిసెంబరు 25

నేటి మధ్యాహ్నం 12 గంటలకు అపోలో 8 చోదకులు చంద్రమండలం నుంచి భువికి దిగేముందుగా పేల్చిన యింజను వార్తను ఆకాశవాణి ప్రసారం చేయడం వలన ఆకాశవాణి మామూలు ప్రసారాలకి అంతరాయం కలిగింది.

ఈ వార్తను ఒక విముఖంపాటు ఇంగ్లీషు, హిందీలో ప్రసారం చేశారు.

సోవియట్ అభినందనలు

వాషింగటన్, డిసెంబరు 25

అపోలో 8 చోదకులకు సోవియట్ వ్యాఖ్యాతలు నిన్న అభినందనలు తెలుపుతూ చంద్రమండలానికి ఇంకా దగ్గరగా చోదకులతో రోదసీనౌక పంపడం త్వరలోనే సాధ్యమవుతుందని అన్నారు.

అపోలో 8 ఫలితాలను సోవియట్ యూనియన్ అభినందిస్తున్నదని, అమెరికా సాధించిన తాజా సమాచారంతో తమ రోదసీ కార్యక్రమం ముందుకు పోతుందని ఆశిస్తున్నామని ప్రఖ్యాత సోవియట్ శాస్త్రవేత్త తెలిపాడు.



అపోలో 8 - చోదకులు (ఎడమనుండి కుడికి) ఫ్రాంక్ బోర్మన్, విలియమ్ ఎ. ఆండర్స్, జేమ్స్ ఎ. లోవెల్ (జూనియర్)

తొలివార్తలు

(2 వ పేజీలో)

చతుర్థ ప్రణాళికలో విద్యా కేటాయింపు తగ్గింపు

కేంద్ర విద్యా సహాయ మంత్రి శ్రీ షేర్ సింగ్ ప్రకటన

పాట్నా, డిసెంబరు 25

చతుర్థ ప్రణాళికా కాలంలో విద్యా కేటాయింపు రు.850 కోట్లకు తగ్గించవచ్చునని నే డిక్కడ కేంద్ర సహాయ మంత్రి శ్రీ షేర్ సింగ్ పత్రికా విలేకరులతో అన్నారు.

చతుర్థ ప్రణాళికా కాలంలో విద్యకు రు. 1300 కోట్లు కేటాయించాలని ఇంతకు ముందు ప్రతిపాదించారు. అయితే ఇప్పుడు ఆ కేటాయింపును తగ్గించాలని ప్రతిపాదిస్తున్నారు.

అనేక పథకాలను చేబట్టడంకన్నా ఫలప్రదమైన పథకాలకు పరిమితం కావడానికి ప్రాధాన్యత విస్తామని ఆయన చెప్పారు.

విద్యా పెట్టుబడిలో కేంద్రంవాటా రు. 250 కోట్లకు పైగా ఉంటుందని తెలిపారు.

దేశ విద్యా విధాన ప్రాథమిక సూత్రాలు రూపొందింపబడినాయని, వాటికి కట్టుబడి ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరామని శ్రీ షేర్ సింగ్ అన్నారు.

విశ్వ విద్యాలయ దశకు లోపు 12 యేండ్ల పాఠశాల విధానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించాలని, అందువలన ఉన్నత విద్యకు సరిపడని వారు వారి ఇష్టం ప్రకారం ఏదోఒక వృత్తి విద్యకు వెళ్లవచ్చునని చెప్పారు.

ప్రాథమిక విద్యను విస్తృత పరచడం, పెరుగుతూ విద్యలో గుణాత్మక మెరుగుదల ఉన్నత విద్యా ప్రమాణాలను పెరుగు పరచడంలో ఈ కార్యక్రమం కూడా మిళితమై ఉన్నదని ఆయన తెలిపారు.

రానున్న 15,20 సంవత్సరాలకు సమగ్రమైన కార్యక్రమంపై శ్వేతపత్రాలను సిద్ధం చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా యిచ్చామని చెప్పారు.

నిప్పుచ్చరంగా ఉన్న చంద్రమండలం

—అపోలో యాత్రీకుల వర్ణన

కేప్ కెన్నెడీ, డిసెంబరు 24

చంద్రమండలంపై గల సువిశాలమైన తెలుపు, నలుపు-వెలుగునీడలను చూపించే టెలివిజన్ చిత్రాలను అపోలో చోదకులు నేటి రాత్రి రెండవ పర్యాయం నేరుగా భూమికి ప్రసారం చేశారు.

నౌక కమాండర్ ఫ్రాంక్ బోర్మన్ చంద్రమండలం గురించి తన అభిప్రాయాన్ని తెలిపారు.

"చంద్ర మండలి వాసయోగ్యం కాని విస్తారమైన మరుభూమిలాంటిది. నివశించడానికి, లేదా పనిచేయడానికి ఏమంత ఉత్సుకతను కలిగించేదిగా లేదు.

విశాలమైన చంద్రుని ఉపరితలాన్ని దానికి రెండున్నర లక్షలమైళ్ళదూరంలో రోదసీ ఎడారిలో ఒయాసిస్‌లా కనిపిస్తున్న భూమి చిత్రాన్ని వారు టెలివిజన్‌లో భూవాసులకు ప్రసారం చేశారు.

చంద్రమండల దిక్చక్రము ఒక మెరుస్తున్న పళ్లెములాగా, భూమి ఉదయిస్తున్న చిన్న సూర్యునిలాగా అందులో కనిపించింది.

"గత 15 గంటలుగా భూమి ఆకృతిని మేము కెమెరాలో చూస్తున్నాం" అని బోర్మన్ చెప్పాడు.

చంద్రమండలంలో ప్రతి ఒక్కరికి భిన్నరూపంలో కనిపిస్తుందన్నారు.

చంద్రమండలంపై సూర్యకాంతి ప్రసరిస్తున్నవైపుకు అంతరిక్షనౌక చేరగానే "సూర్యకిరణాలుచంద్రమండలంపై కాలూనే పరిస్థితులకు అనువుగా వున్నవి" అని లోవెల్ చెప్పారు. కాలూనడానికి గుర్తించిన అనువైన ప్రాంతాలను తన సులభంగా కనుగొన గలుగుతున్నానని తెలిపారు.

చంద్రమండల తూర్పు భాగంలో ప్రథమంగా కాలూనడానికి ఎంచుకున్న స్థలంవైపుకు లాగానే లోవెల్ ఇలా చెప్పాడు: "దిగడానికి మంచి స్థలాన్ని మేము గుర్తించగలమని భావిస్తున్నాం".

అపోలో-8 పరిభ్రమణ వరకు మానవులు చూడకుండావున్న చంద్రమండల వెనుకభాగం ఖచ్చితంగా దిగడానికి అనువైనస్థలంకాదు.

"అది మా పిల్లలు చాలా కాలంగా అరుచుకుంటున్న ఇసుక తెన్నెలా వుంది" అని ఆండర్స్ చెప్పారు.

ఒక అగ్నిపర్వత శిఖరాన్ని తాను చూశానని దాని చివర చుట్టూ అగ్నిపర్వతం ద్రద్దలయ్యే దశ్యలు వున్నట్లుగా కనిపించిందని ఆయన చెప్పారు.

అంతరిక్ష నౌక మార్గదర్శిక అద్దాలు కనుపావలకన్నా మెరుగుగా వున్నాయని చెప్పారు.

రోదసిలో వారం రోజులు

అపోలో-8 చోదకులు ప్రస్తుత నిర్ణీత కార్యక్రమం ప్రకారం డిసెంబరు 27 శుక్రవారం నాటికి తమ చంద్రలోక యాత్రను ముగించుకొని భూమికి చేరతారు.

డిసెంబరు 21 న భారతీయ కాలమానం ప్రకారం 0-41 గంటలకు పెన్సాప్ లోని ప్రయోగ కేంద్రం నుండి ప్రయోగించబడిన ఈ అంతరిక్ష నౌక 147 గంటలపాటు మహోన్నతమైన మానవ సాహస యాత్రను ముగించుకొని శుక్రవారం భారతీయ కాలమానం ప్రకారం రాత్రి 9.21 గంటలకు పసిఫిక్ సముద్ర మధ్యలోకి వచ్చి పడుతుంది.

చతుర్థ ప్రణాళికలో కాకిరాయి ఎగుమతి పెంపుదల పథకం

న్యూఢిల్లీ, డిసెంబరు 25

చతుర్థ ప్రణాళికాంతానికి సాలీనా 2 కోట్ల 00 లక్షల కాకిరాయిని ఎగుమతి చేయాలని ప్రభుత్వం తన లక్ష్యంగా నిర్ణయించింది.

ఈ లక్ష్యాన్ని దశలవారీ కార్యక్రమం ప్రకారం సాధించాలని ప్రతిపాదించారు.

దివి తాలూకాలో మార్క్సిస్టు, ఉగ్రవాదపార్టీలకు

గూడపాడు గ్రామంలో 153 మంది రాజీనామా

—మాతృ సంస్థలో తిరిగి చేరిక

బల్లవల్లి, డిసెంబరు 25

కృష్ణాజిల్లా దివితాలూకా గూడపాడు గ్రామానికి చెందిన మార్క్సిస్టుపార్టీ, విప్లవ కమ్యూనిస్టుపార్టీ [ఉగ్రవాదులు] ల సభ్యులు 33 మంది ఆ పార్టీల చీలిక విధానాలను, కమ్యూనిస్టు ఉద్యమానికి చేస్తున్న చేటును గుర్తెరిగి ఆ పార్టీలకు రాజీనామాలు చేశారు. మాతృ సంస్థ అయిన భారత కమ్యూనిస్టు పార్టీలో చేరడానికి నిర్ణయం తీసుకున్నారు.

ఆ 33 మంది సభ్యులు సంయుక్తంగా ఈ క్రింది ప్రకటనను చేశారు:

1964 లో భారత కమ్యూనిస్టుపార్టీని చీల్చి శ్రీ సుందరయ్య నాయకత్వాన మార్క్సిస్టుపార్టీని ఏర్పరచినపుడు ఆపార్టీ విప్లవ కార్యక్రమానికి సన్నిహితంగావుందని విశ్వసించి మేము మార్క్సిస్టుపార్టీలో చేరాము అయితే మార్క్సిస్టు పార్టీ నుండి శ్రీ నాగిరెడ్డి నాయకత్వాన వేరొక గ్రూపు చీలి ఉగ్రవాద పార్టీగా రూపొందడంతో, 1964 లో పార్టీని చీల్చడం కమ్యూనిస్టు ఉద్యమ విచ్ఛిత్తికిమాత్రమే తోడ్పడిందని గుర్తించాము.

"ఉగ్రవాదపార్టీ నేడు ఆంధ్రదేశములో అనుసరిస్తున్న విచ్ఛిన్నకర, దుందుడుకు విధానాలతో మేము అంగీకరించలేక పోతున్నాం. మా గ్రామంలో వి గౌడ, హరిజన, రజక తదితర పేద ప్రజానీకం ఇటీవల సమావేశమై, భారతకమ్యూనిస్టుపార్టీ కార్యక్రమమే కమ్యూనిస్టుపార్టీలో తిరిగి చేరుటకు నిర్ణయించుకున్నాం."

రాజీనామాలుచేసి మాతృ సంస్థలో చేర నిర్ణయించుకున్న 33 మంది పేర్లు:

శ్రీయుతులు ఈదే చంద్రశేఖరరావు, కేశాని సుబ్బారావు, ఈదే పురుషోత్తం, ఈదే రామప్పలు, ఈదేదానయ్య, ఎమినీసుదుర్గయ్య, వీరంకి శోభనాద్రి, ఈదే బసవపూర్ణయ్య, ఈదే భగవంతరావు, చోరగుడి వెంకటేశ్వరరావు, ఈదే రామప్పయ్య (జగన్నాథం), చోరగుడి నాంచారయ్య, బక్కా సాంబశివరావు, కర్నేపల్లి సుబ్బారావు, ఈదే పూర్ణయ్య ఈదే శేషగిరిరావు, ఈదే నాంచారయ్య, ఈదే రామప్పయ్య (లక్ష్మయ్య).

(మిగతా 2 వ పేజీలో)

ప్రభుత్వ శాఖలలో కాన్సర్ లాగ విస్తరించిన అవినీతి

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఓబులరెడ్డి ఆందోళన

హైదరాబాదు, డిసెంబరు 25

ప్రభుత్వ సర్వీసులలోని అన్ని శాఖలలో క్రిందినుంచి పైవరకు అవినీతి కాన్సర్ లాగ విస్తరించిందని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిన్న ఒక అవినీతి కేసులో తీర్పు యిస్తూ తన ఆందోళనను వ్యక్తపరిచింది.

విపరీతంగా పెరుగుతున్న ఈ చెడుగును నిరోధించడానికి అవినీతి వ్యవస్థకు పాల్పడిన ప్రభుత్వ ఉద్యోగి ఆస్తులను స్వాధీనం చేసుకొనడంతోపాటు కఠినమైన కనీస శిక్షను విధించడానికి సడలింపు లేని చట్టాన్ని రూపొందించాలని న్యాయమూర్తి శ్రీ ఓబులరెడ్డి అన్నారు.

మొదటి తరగతి రైల్వే అధికారి శ్రీ రాజేశ్వరనాథ్‌కు అతిసిరి కారుడు చట్టం క్రింద నికింద్రాబాదు ప్రత్యేక జడ్జి విధించిన ఒక యేడాది కఠినశిక్షను శ్రీ ఓబులరెడ్డి రద్దుచేస్తూ పై అంశాలను ఉపన్యసించారు.

ఈ కేసును దర్యాప్తు చేసిన ప్రత్యేక పోలీసు సూపరింటెండెంటు శ్రీ పి. సత్యనారాయణను కేసునుంచి అతికారి తప్పించుకొనడానికి వీలులేకుండా కేసు పెట్టినందుకు న్యాయమూర్తి అభినందించారు.

రవాణా కంట్రాక్టరునుంచి చట్టవిరుద్ధంగా మూడు నెలలపాటు ప్రతిహారి రు. 200 లను అ రైల్వేఅధికారి డిమాండ్ చేశాడు. ఈ విషయమై వచ్చిన నేరారోపణ ప్రాతిపదికపై ప్రత్యేకంగా పోలీసుదళం కాపుకాసి 1964 సెప్టెంబరులో అ అధికారికి కంట్రాక్టరు రు. 200 లు యిస్తూండగా పట్టుకున్నారు.

ఈ ప్రానిక్యూషన్ కేసు కథనం యిది.

'స్టెర్లింగు భీమా కంపెనీపై దర్యాప్తు అవసరంలేదు'

ముఖ్యమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 24

స్టెర్లింగ్ సాధారణ భీమాకంపెనీవ్యవహారంపై దర్యాప్తు చేయాల్సిన అవసరంలేదని భీమా కంట్రోలరు అభిప్రాయ పడ్డారని నేటి రాజ్యసభలో ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ తెలిపారు.

భీమాచట్టం క్రింద రాజీనామా చేసిన చట్టబద్ధ సంస్థలు సంతృప్తికరంగా ఉన్నందున దర్యాప్తు అవసరం లేదన్నారు.

అపోలో-8 ప్రయాణ వివరాలు

26 డిసెంబరు : సా॥ 2.21 భూమి నుండి 314500 కిలోమీటర్ల ఎత్తులో

26 డిసెంబరు : రాత్రి 10-21 భూమి నుండి 209050 కిలో మీటర్ల ఎత్తులో

27 డిసెంబరు : పగలు 1-21 భూమి నుండి 111000 కిలోమీటర్ల ఎత్తులో

27 డిసెంబరు - 6.21 సా॥ భూమి నుండి 31450 కిలోమీటర్ల ఎత్తులో

27 డిసెంబరు : రాత్రి 9-21 ఎనిఫిక్ సముద్రములో



జోర్డాన్ గ్రామంపై ఇజ్రాయిల్ దాడి

పాలస్తీనా విముక్తి సంఘటన చేతిలో 118 మంది ఇజ్రాయిల్ సైనికుల హతం

అమ్మాన్, డిసెంబరు 25

ఉత్తర జోర్డాన్ లోయలోని అల్‌మాన్షియా ప్రాంతంపై ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు నిన్న బాంబులు కురిపించాయి.

రంజాన్‌పండుగ అనంతరం ఇజ్రాయిల్-జోర్డాన్ జలగాలమధ్య సంఘర్షణ ప్రజ్వరిల్లడం ఇదే ప్రథమం.

స్థానిక కాలమానం ప్రకారం నిన్న ఉదయం 7.30 గంటలకు ఇజ్రాయిల్ టాంకులు, సైనిక బలగాలు మాన్షియా గ్రామం దిశగా పిరంగులతో సుమారుపాతికలతోనూ కాల్పులు జరిపాయని జోర్డాన్ సైనిక ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ చెప్పారు.

తోడ కాల్పులు జరిపిన 30 నిమిషాల విమ్మట ఇజ్రాయిల్ యుద్ధవిమానాలు మాన్షియా గ్రామంపై రాకెట్లు, నాపాం బాంబులు కురిపించాయని ఆయన వెల్లడించారు.

స్థానిక కాలమానం ప్రకారం నిన్న ఉదయం గం॥ 8.56 ల వరకూ ఇజ్రాయిల్ యుద్ధవిమానాలు దాడులు సాగిస్తూనే వున్నాయని ఆయన అన్నారు.

118 మంది ఇజ్రాయిల్ సైనికుల హతం

ఇది ఇలా వుండగా ఇజ్రాయిల్ ఆక్రమిత ప్రాంతంలో ఈ నెల మొదటి వారం రోజుల్లో పాలస్తీనా విముక్తి సంఘటన 15 పార్టీలు దాడులు జరిపి 118 మంది ఇజ్రాయిల్ సైనికులను వధించింది. ఈ విషయాన్ని విముక్తి సంఘటన నిన్న అమ్మాన్‌లో ప్రకటించింది.

ఆరోగ్య మంత్రిత్వశాఖ మాజీ కార్యదర్శికి జరిమానా

న్యూఢిల్లీ, డిసెంబరు 25

టోక్యోనుండి అనుమతికిమించి అదనంగా సరుకులు తెస్తున్నందుకు ఆరోగ్య మంత్రిత్వశాఖ మాజీ కార్యదర్శి శ్రీ గోవిందనారాయణ్‌కు కస్టమ్స్ అధికారులు రు. 800 నుంచి మరో రు. 50 వ్యక్తిగత జరిమానాను విధించారు.

దేశంలోని మరే యితర పౌరునివైనా వర్తింపజేసే విధంగానే ఆయనకు కూడా నిబంధనలు వర్తింపజేయబడినాయని ఆర్థిక శాఖస్టేట్ మంత్రి శ్రీ టి.సి. పంత్ నిన్న రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు.

శ్రీ నారాయణ్ ప్రస్తుతం రక్షణఉత్పత్తుల విభాగ కార్యదర్శిగా వుంటున్నారు. ఆయన 1967 సెప్టెంబరు 10 న టోక్యో నుండి తిరిగి వస్తూవెంట రు. 1200 విలువగల వస్తువులను తీసుకొని వచ్చారు.

మరో 5 వేల టన్నుల రబ్బరు దిగుమతికి పర్మిట్లు

ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 23

టైర్ ఉత్పత్తిదారులకు సరాసరి 5 వేల టన్నుల రబ్బరు దిగుమతి చేసుకోవటానికి పర్మిట్‌లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ఇటీవల విదేశాలనుండి తెచ్చుకున్న 5 వేల టన్నుల రబ్బరుకాక అదనంగా ఈ దిగుమతికి పర్మిట్ ఇస్తారు.

దేశంలో రబ్బరుకొరతవల్ల ఏర్పడిన పరిణామాలను తట్టుకునే మార్గాలను గూర్చి నేడు అంతర్ మంత్రిత్వశాఖల చర్చలు జరిగాయని తెలుస్తున్నది. పారిశ్రామికాభివృద్ధి మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ వాంచూ చర్చలలో పాల్గొన్నారు. కేరళ రబ్బరు, తోటకార్మికుల సమ్మెమూలంగా ఏర్పడినకొరతను తట్టుకొనేందుకు ముందు స్వల్పకాలిక చర్యలను చేపట్టదలచారు.

దీర్ఘకాలిక చర్యలుగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో 20 వేల టన్నుల రబ్బరును దిగుమతి చేసుకోవాలని నిర్ణయించారు.

ఇందులో 10 వేల టన్నుల్ని ఉత్పత్తిదారులకు కేటాయించి, మిగిలిన 10 వేల టన్నుల్ని విల్వ చేయాలని సమావేశం అభిప్రాయ పడింది.

క్రిస్మస్ వేడుకలు

బెత్లెహాంలో ఇజ్రాయిల్ నిర్బంధకాండ

బెత్లెహాం, డిసెంబరు 25

క్రీస్తు జన్మస్థలమైన బెత్లెహాం నగరాన్ని సందర్శించడానికి ప్రపంచం నలుమూలల నుంచి వేలాదిమంది యాత్రికులు నిన్న యిక్కడికి చేరారు.

ఈ యాత్రికులచుట్టూ భారీయెత్తున ఇజ్రాయిల్ సైనికులూ, పోలీసులూ మోహరించి వున్నారు. అరబ్ గెరిల్లాలు మెరుపు దాడులు జరిపే ప్రమాదమున్నదనే సాకుతో ఇజ్రాయిల్ ఈ చర్యకు ఒడిగట్టింది.

చివరకు మేరీమాత క్రీస్తును ప్రసవించిన స్థలమని వ్యవహరించబడే పురాతన వస్త్రశిథిలంపై సైతం ఇజ్రాయిల్ సైనికులు తిష్టవేసి వున్నారు.

బెత్లెహాం వెలువల గొడ్డుకావళుల పోలాల్లో సైతం ఈ సైనికులు యాత్రికులను సోదా చేయడమేగాక, గొర్రెల మందలను గూడా సోదా చేశారు. ఈపురాతన ప్రాంతంలోనే క్రీస్తు జన్మగురించి తెలియజేయడానికి దేవదూత ప్రత్యక్షమైనట్లు చెప్పబడుతుంది.

ఈ ప్రాంతంలో అరబ్బులు మందు పాతరలను పాతివుండవచ్చుననే అనుమానంతోనే ఇజ్రాయిల్ సైనికులు ఈ సోదా చేశారు.

ఇది ఇలా వుండగా దీనికిముందు గెరిల్లా స్థావరాలపై దాడులుచేసే ఉద్దేశ్యంతో ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు గెలిలీ సముద్రానికి ఉత్తరంగా 30 మైళ్ళ దూరాన జోర్డాన్ ప్రాంతంపై విన్యాసాలు జరిపాయి.

కల్లోల పశ్చిమసీయా ప్రాంతంలో శాంతి ఒయాసిస్సుగా క్రీస్తు జన్మదిన సందర్భంగా భావించబడే ఈ చిన్న నగరంలో క్రీస్తు బోధనలకు వ్యతిరేకమైన ఇలాంటి సైనిక చర్యలు జరగడం యిక్కడ యాత్రికులకు కంబగింపుగా వుంది.

జెరూసలెం నుండి యాత్రికులు బెత్లెహాం వెళ్ళేందుకు ఇజ్రాయిల్ అనేక నిర్బంధాలు పెట్టింది.

ఇజ్రాయిల్ ప్రభుత్వం ఇన్ని ఆంక్షలూ, విధినిషేధాలు విధించినా 25 వేలమంది యాత్రికులు బెత్లెహాం చేరుకున్నారు. వీరిలో 2 వేలమందిదాకా అరబ్‌దేశాలనుండి వచ్చిన వారు ఉన్నారని ఇజ్రాయిలీలు చెప్పారు.

అపోలో యాత్రికుల భద్రతకై ప్రార్థనలు

కేప్ కెన్నెడీ, డిసెంబరు 25

అపోలో-8 అంతరిక్ష యాత్రిక త్రయం సురక్షితంగా భువికి దిగిరావాలని కాంక్షిస్తూనే దీక్షకుడ చర్చిలన్నింటిలోను క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.

జిమ్మాలో మతసామరస్యం

క్రిస్మస్ వేడుకల సందర్భంగా

జమ్మూ, డిసెంబరు 25

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా నేడిక్కడ మత సామరస్యాన్ని ప్రదర్శించారు. స్థానిక చర్చిలో హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు ప్రార్థనలు జరిపారు. ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు.

స్థానిక చర్చిలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుసయ్యద్ మీర్ కాసిం ప్రసంగించారు.

విద్యా విధానాల అమలుకు సమగ్ర శాసనం

రానున్న శాసనసభ సమావేశంలో ప్రవేశపెట్టనున్నట్లు రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 25

నూతన విద్యావిధానం, విద్యావిధాన కార్యక్రమాలను చట్టబద్ధంగా అమలు జరిపేందుకు అనువుగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వచ్చే శాసనసభ సమావేశంలో సమగ్రమైన బిల్లును ప్రవేశపెడుతుంది.

భవిష్యత్తులో 15, 20 సంవత్సరాలకు సంబంధించి విద్యావిధాన కార్యక్రమాన్ని రూపొందించే ముందు, గత 15 సంవత్సరాలలో ఆంధ్రరాష్ట్రంలో సాధించిన విద్యావిస్తృతిపై ఇక సమీపపుస్తకం ప్రచురించటం జరుగుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు నేడిక్కడ విలేకరులతో తెలియచేశారు.

క్రమబద్ధమైన విద్యావిధానాన్ని ప్రవేశపెట్టేందుకు విద్యావిధానానికి సంబంధించిన నిబంధనలు ఒంటికపోవటం లోపమని శ్రీ నరసింహారావు అన్నారు. విద్యాశాఖల అధికారులను సరిగా నిర్వహించకపోవటం, ప్రైవేట్, ప్రభుత్వ స్కూళ్ళలోని ఉపాధ్యాయుల పని పరిస్థితులు సరిగా లేకపోవటంవలన విద్యావిధానాలను అమలు పరచటానికి తీవ్రమయిన ఆటంకాలు ఏర్పడుతున్నాయని అన్నారు. ప్రస్తుత లోపాలన్నింటిని నివారించేందుకొరకే ఈ బిల్లు తీసుకురావలని వస్తున్నదని శ్రీ నరసింహారావు అన్నారు.

నాలుగవ ప్రణాళికలో విద్యావిస్తృతి చేయటం, విద్యా విధానాలను పటిష్టవంతం చేయటం జరుగుతుందని అన్నారు. దీనికి అనువుగా ప్రతి స్థాయిలోను ఒక ప్రణాళికను అమలు జరపాలి.

విద్యాశాఖ పరిపాలనకు సంబంధించి ఒక శాసనాన్ని రూపొందించవలసిన అవసరం ఎంతైనా వున్నదని, నిర్దిష్టమైన శాసనం లేకపోవడంవలన సహకారధోరణంలో ఇచ్చే గ్రాంటు ఇవ్వటంలో అనేకలోపాలు జరుగుతున్నాయని శ్రీ రావు అన్నారు.

గతంలో రాష్ట్రప్రభుత్వం వశపరచుకున్న ప్రైవేటు స్కూళ్ళను తిరిగి వప్పగించవలసిందిగా, హైకోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు.

విద్యను జాతీయంచేయాలనటం ప్రస్తుత బిల్లు ఉద్దేశంకాదని, పాఠశాల పనివరిస్థితులలో స్థాయిని నిలబెట్టేందుకు ఈ బిల్లు ఉద్దేశింపబడిందని శ్రీ రావు అన్నారు.

కామన్వెల్తు సభలో కాశ్మీర్ సమస్య

తీసుకు రావచ్చునని పాక్ విదేశాంగమంత్రివెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 24

లండన్‌లో జనవరి 6 న జరగనున్న 'కామన్వెల్తుప్రధానుల సమావేశంలోపాకిస్తాన్ కాశ్మీర్ సమస్యను తీసుకురానుంది.'

పాకిస్తాన్ విదేశాంగమంత్రి అర్జత్ హుస్సేన్ పై విషయాన్ని లాహోర్‌లో పత్రికలవారితో సూచనప్రాయంగా తెలిపాడు.

కామన్వెల్తు సమావేశం ఎజెండా, సంప్రతింపుల సరళిపైన కాశ్మీరు సమస్యను తీసుకురావడం ఆధారపడి వుంటుందని ఆయన అన్నారు. లండన్ సమావేశానికి వెళ్ళే పాక్ ప్రతినిధి వర్గానికి హుస్సేన్ నాయకత్వం వహిస్తారు.

సోవియట్ విదేశాంగ మంత్రి గ్రోమికో ఆహ్వానం మేరకు ఫిబ్రవరి నెలలో సోవియట్ యూనియన్ పర్యటించనున్నట్లు ఆయన తెలిపారు.

డ్రైనేజి సెస్సు వసూలుకు నోటీసులు

శ్రీ సిద్ధారెడ్డి వెల్లడి

హైదరాబాదు, డిసెంబరు 24

కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాల్లో ఎకరానికి రు. 10 ల నుండి రు. 20 ల వరకు డ్రైనేజి సెస్సు వసూలుచెయ్యడానికి వీలుగా 1969 జనవరి ఆఖరున ప్రత్యేక నోటీసులు జారీ చెయ్యవలసిందిగా డిసెంబరు 20వ తేదీన ఒక ప్రకటన జారీచేయబడింది. డ్రైనేజిసెస్సు చట్టం ఆంధ్ర శాసనసభలో ఆమోదింపబడిన విషయం 'విశాలాంధ్ర' పాఠకులకు విదితమే.

పై విషయాన్ని నేడు పత్రికలవారితో జరిగే సమావేశంలో మంత్రి శ్రీ కీలం సిద్ధారెడ్డి చెప్పారు.

పై రెండు జిల్లాల్లోని డెల్టాప్రాంతాల్లోనుగల 22 లక్షల ఎకరాలపైన, ఆరు వార్షిక వాయిదాలలో రు. 25 కోట్ల డ్రైనేజి సెస్సు వసూలు చెయ్యబడుతుంది.

మార్చి 15 లోగా పై సెస్సు వసూలు చెయ్యడంవల్ల, రాష్ట్ర ఖజానాకు అదనంగా రు 4 కోట్లు లభిస్తుందని మంత్రి చెప్పారు.

ఎర్రకోటపై నెహ్రూ ప్రతిమ

ఢిల్లీ కార్పొరేషన్ నిర్ణయం

హైదరాబాద్, డిసెంబరు 24

స్వాతంత్ర్య దినంనాడు 17 సంవత్సరాల పాటు దేశానికి శ్రీ॥ శ్రీ॥ నెహ్రూ సందేశమిచ్చిన ఎర్రకోట శిఖరంపై నెహ్రూ విగ్రహాన్ని ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిష్ఠించ దల్చింది. ఢిల్లీ పరిపాలనాధికారులు, ప్రైవేటు కళాకారులు గల బృందం ఈ ప్రదేశాన్ని అందుకు ఎంచుకుంది.

బీహారులో కాంగ్రెసు అభ్యర్థులచే పార్టీ టిక్కెట్లు తిరస్కృతి

పాట్నా, డిసెంబరు 24

బీహారులో షహాబాద్ జిల్లా షహపూర్ నియోజకవర్గ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ భువనేశ్వర్ మిశ్రా మాధవ్ పార్టీ టిక్కెట్టును తిరస్కరించారు.

పదవ సార్వత్రిక ఎన్నికలలో షహపూర్ నియోజక వర్గం నుండి యస్.యస్.పి. నాయకుడు శ్రీ రామానంద తివారీ ఎన్నికైన కారణంగా, భువనేశ్వర్ మిశ్రా తన ఎన్నికపట్లఅధైర్యంతో ఇప్పుడు పార్టీటిక్కెట్టును తిరస్కరించాడు.

కాంగ్రెసు శాసనసభాపార్టీ మాజీ ఛీఫ్‌విప్ శ్రీ యస్. డి. యోగం చైదాసా నియోజక వర్గంనుండి తన అభ్యర్థిత్వాన్ని మార్చుకోవాలనే అభిప్రాయం వ్యక్తంచేశారు.

వీరితోసహా యింతవరకు అరడజనుమంది కాంగ్రెసు అభ్యర్థులు పోటీనుండి ఉపసంహరించుకోవడంగాని, తమకు కేటాయించిన నియోజకవర్గాల్ని మార్చవలసిందిగా కోరడంగాని జరిగింది.

ఒకటి రెండు రోజుల్లో అన్ని నియోజకవర్గాల్లోను అభ్యర్థుల నియామకాన్ని గురించి ప్రకటిస్తానని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎ.పి. శర్మ నేటిరాత్రి యు.యన్.ఐ తో చెప్పారు.

గూడపాడులో 33 మంది రాజీనామా

(1 వ పేజీ తరువాయి)

దోనుగుడి గంగారావు, ఈడే నాంచారయ్య, కోలవెన్ను అప్పాదాం, బంద్రపల్లి కోటయ్య, బంద్రపల్లి దశరథుడు, మొవ్వ మాణిక్యాలు, బంద్రపల్లి నల్లయ్య, విన్నకోట వెంకటేశ్వరరావు, దాసరి కృష్ణారావు, ఈడే కృష్ణమూర్తి వరిశె దుర్గయ్య, కంభం అక్కయ్య, కంభం రామారావు, దోమతోటి పిట్టయ్య, కొడాలి కోటయ్య (డాక్టరు).

వీరంతా తమ ప్రకటనపై సంతకాలుచేసి దానిని దివి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యాలయంలో అందజేశారు.

కేరళ బడ్జెట్ సమావేశం

1969 జనవరి 3 న ప్రారంభం

తిరువనంతరం, డిసెంబరు 24

కేరళ శాసనసభ బడ్జెట్ సమావేశం 1969 జనవరి 3 వ తేదీనుండి ప్రారంభం కాబోతున్నది. జనవరి 25 నుండి ఫిబ్రవరి 6 వరకు మధ్యలోసమావేశాలుండవు. ఆతరువాత తిరిగి ప్రారంభమై మార్చి 31 వరకు సమావేశాలు జరుగుతాయి. జనవరి 3న గవర్నర్ శ్రీ విశ్వనాథన్ ప్రసంగిస్తారు.

1969-70 బడ్జెట్‌ను ఫిబ్రవరి 7 న ఆర్థిక శాఖమంత్రి శ్రీ ఏ. కె. బాలా సమర్పిస్తారు. 11 నుండి 3 రోజులు చర్చ జరుగుతుంది.

గ్రాంటుల అవసరాలపై ఓటింగ్ ఫిబ్రవరి 18 న ప్రారంభమై మార్చి 6 వరకు జరుగుతుంది. అప్రోప్రియేషన్ బిల్లును మార్చి 24 న సమర్పిస్తారు.

మొత్తంబడ్జెట్ సమావేశంలో 60 సార్లు సిటింగ్ జరుగుతుంది.

ఢిల్లీ హోటళ్లు బంద్

వేలాది సిబ్బంది నిరవధికసమ్మె ఫలితం

న్యూఢిల్లీ, డిసెంబరు 25

ఢిల్లీలోని వివిధ హోటళ్ళలో పనిచేస్తున్న 4 వేలమంది వెయిటర్లు, కుక్‌లు, యితర సిబ్బంది నిరవధిక సమ్మె ప్రారంభించటంతో రాజధానిలోని రెస్టారెంట్లు, హోటళ్లు మూతబడ్డాయి.

ఒకపెద్దహోటల్‌లో వేతనసంఘం నిర్ణయాలు అమలుపరచనందుకు నిరసనగా ఈ సమ్మె ఉద్దేశించ దిన విషయం పాఠకులకు విదితమే.

యూనియన్‌కు-హోటల్ మేనేజిమెంటుకు మధ్య సంతృప్తికరమైన వరిష్కారం జరిగేంతవరకు సమ్మెకొనసాగు తుందని ఢిల్లీహోటల్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ప్రభుత్వరంగ అశోకాహోటల్ ఉద్యోగులలో కొందరు నిన్న ఉదయం హోటల్ ముందు జరిగిన ప్రశాంతమైన ప్రదర్శనలో పాల్గొని సమ్మెచేస్తున్న కార్మికుల పట్ల సంఘీభావాన్ని ప్రకటించారు.

ప్రభుత్వరంగ హోటళ్ళు మాత్రం పని చేస్తున్నాయి. పెద్దహోటళ్ళు కొన్నివని చేస్తున్నాయి.

రాజేంద్రనగర్ వ్యవసాయ కార్మిక సమ్మె విరమణ

హైదరాబాదు, డిసెంబరు 25

రాజేంద్రనగర్ వ్యవసాయ క్షేత్ర కార్మికులు ప్రారంభించిన సమ్మెను నిన్న విరమించారు. ఒక వారం రోజులలోపు కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు రాజేంద్రనగర్ క్షేత్ర అభివృద్ధి అధికారి హామీ యిచ్చినందువలన సమ్మె విరమించటం జరిగిందని కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ బాలిరెడ్డి నేడొక ప్రకటనలో తెలియచేశారు.

ఒకటిన్నర సంవత్సరం క్రితం జిల్లా కలెక్టర్ చేసిన నిర్ణయం ప్రకారం పెంచిన వేతనాల బకాయిలను చెల్లించాలని కోరుతూ కార్మికులు డిసెంబరు 20 వ తేదీనుండి సమ్మెను ప్రారంభించారు. నిన్న సమ్మె చేస్తున్న కార్మికులకు సామూహికంగా వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ ఒక గంటపని నిలుపుదల సమ్మెను చేసి వ్యవసాయ క్షేత్ర అభివృద్ధి అధికారి కార్యాలయం ముందు ప్రదర్శన జరిపారు.

సమ్మెను జయప్రదంగా కొనసాగించినందుకు శ్రీ బాలిరెడ్డి కార్మికులకు అభినందనలు తెలియ జేశారు. కార్మికుల సమ్మెను బలపరిచిన ఉద్యోగులకు ఆయన తన కృతజ్ఞతను తెలియ చేశారు.

జనవరి 25 న ఆర్.టి.సి కార్మికుల ప్రదర్శనలు

యూనియన్ కేంద్ర కార్యదర్శి వర్గం పిలుపు

హైదరాబాద్, డిసెంబరు 25

ఆర్. టి. సి. కార్మికుల కోర్కెలపట్ల మేనేజిమెంట్ అవలంభిస్తున్న వైఖరికి నిరసనగా జనవరి 25 వ తేదీన అన్ని ఆర్. టి. సి. కార్యాలయాలముందు ప్రదర్శనజరపవలసిందిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ఎంప్లాయీస్‌యూనియన్ కార్యదర్శివర్గం ఉద్యోగులకు నేడు పిలుపునిచ్చింది.

ఆర్. టి. సి. కార్మికుల కోర్కెలపట్ల మేనేజిమెంట్ అవలంభిస్తున్న వైఖరికి నిరసనగా జనవరి 25వతేదీన అన్ని ఆర్.టి.సి. కార్యాలయాలముందు ప్రదర్శన జరపవలసిందిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి వర్గం ఉద్యోగులకు నేడు పిలుపునిచ్చింది.

యూనియన్ అధ్యక్షులు శ్రీ మక్దుం మోహియుద్దీన్ అధ్యక్షతన సమావేశమైనకార్యదర్శి వర్గం ఆమోదించిన తీర్మానంలో, ప్రభుత్వం ఆమోదించిన పే కమిషన్ సిఫార్సులను ఏకపక్షంగా అమలుజరిపేందుకు మేనేజిమెంటు ప్రయత్నిస్తున్నదని పేర్కొన్నారు. 300 కండక్టర్ల పోస్టులను రద్దుచేయాలని, నగరంలో వని చేస్తున్న 600 మంది డ్రైవర్లను తొలగించాలని కార్పొరేషన్ ఆలోచిస్తున్నదని కార్యదర్శి తన తీర్మానంలో పేర్కొన్నారు.

యూనియన్ ప్రతినిధివర్గం చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకోకపోవటం సంప్రతింపుల ద్వారా సమస్యల పరిష్కారానికి కార్పొరేషన్ చూపుతున్న విముఖత వలన పారిశ్రామిక సంబంధాలను నిలబెట్టటం సాధ్యంకాదని కార్యదర్శి వర్గం పేర్కొన్నది. భవిష్యత్తులో పారిశ్రామిక అశాంతి ఏర్పడకుండావుండేందుకు మేనేజిమెంటు తక్షణమే యూనియన్‌తో చర్చలను జరపాలని కార్యదర్శివర్గం ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు.

మెకానికల్ సిబ్బందికి వాషింగ్ ఎలవెన్సులు మెయింటెనెన్స్ సిబ్బందికి మరొక జత బట్టలను ఇంకా ఇతర సౌకర్యాలను కలిగించేందుకు మేనేజిమెంటు అంగీకరించిందని కార్పొరేషన్ జనరల్ మేనేజర్ చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ, కొంతవరకు అభివృద్ధి సాధించినప్పటికి అనేక తక్షణ సమస్యలపై ఎటువంటి అంగీకారం కుదరలేదని, ఉద్యోగులకు కార్పొరేషన్ చేసిన సౌకర్యాలు సంతృప్తినివ్వలేవని కార్యదర్శి వర్గం పేర్కొన్నది.

ప్రస్తుత పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో పోరాటానికి సన్నద్ధం అవ్వవలసిందిగా కార్యవర్గం ఉద్యోగులకు విజ్ఞప్తి చేసింది.

ప్రభుత్వ రంగ ఉక్కు ఫ్యాక్టరీల అభివృద్ధికి త్రిముఖ పథకం

న్యూఢిల్లీ, డిసెంబరు 25

ప్రభుత్వ రంగంలోని దుర్గాపూర్, బిలాయ్, దుర్గాపూర్ ఉక్కు కర్మాగారాలను లాభప్రదంగా మెరుగు చేయడానికి ఉక్కు, గనుల, ఖనిజాల మంత్రిత్వ శాఖ త్రిముఖమైన పథకాన్ని తయారుచేసింది.

మంత్రివర్గం పరిశీలనకు ఈ పథకాన్ని ఉక్కు మంత్రిత్వశాఖ సిద్ధం చేసింది. దీనిని ధరలు, ఉత్పత్తిపైనున్న మంత్రివర్గ కమిటీ పర్యవేక్షిస్తుంది. తరువాత మంత్రివర్గం ఆ పథకాన్ని పరిశీలిస్తున్నది.

ఈ కర్మాగారాల పెట్టుబడి మొత్తంలో రు.200కోట్లమేరకు రద్దుచేయాలని ఒకసూచన వచ్చింది. ఈ కర్మాగారాలపై అత్యధికంగా పెట్టుబడిపెట్టారని, ఈ కర్మాగారాలకు వచ్చే ఆదాయాలలో ఎక్కువ భాగం వడ్డీకి, అరుగుదలకు, పోతుందని ఉక్కు మంత్రిత్వశాఖ భావిస్తున్నది.

నల్లగొండతో హైదరాబాద్‌ను కలిపే రైల్వే లైను సర్వే త్వరలో పూర్తవుతుందని

కేంద్ర న్యాయ ఉపమంత్రి వెల్లడి

హైదరాబాదు, డిసెంబరు 25

నల్లగొండను హైద్రాబాదులో కలిపే రైల్వేలైను సర్వే కార్యక్రమం ఒకటి రెండు మాసాలలో పూర్తవుతుంది.

కేంద్ర న్యాయ, మైనారిటీ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ యూనస్ సలీం నేడిక్కడ వెల్లడించారు.

దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజరు శ్రీ యన్. యస్. స్వామినాథన్‌తో మంత్రి పై విషయాన్ని గురించి చర్చించారు.

ఒకటి, రెండు మాసాలలో హైదరాబాదులో నల్గొండను కలిపే రైల్వేసర్వే పూర్తి అవుతుందని, తరువాతతీసుకోవలసిన చర్యలను తయారుచేసి అవసరమైన తర్వాత త్వరగా ప్రణాళికా సంఘానికి సమర్పిస్తామని కేంద్ర మంత్రితో శ్రీ స్వామినాథన్ చెప్పారు.

కేరళ ఆర్.టి.సి. సమ్మె కొనసాగింపు

తిరువనంతపురం, డిసెంబరు 25

కేరళ ఆర్. టి. సి. కార్మికులు నేటికి ఆరురోజులుగా నిరవధిక సమ్మెసాగిస్తున్నారు.

తిరువనంతపురంలో కొన్ని సిటీ బస్ సర్వీసులను నడపడంలో నేడు పరిస్థితి కొంత మెరుగైంది. మొత్తం 37 సిటీబస్‌లను నడిపారు.

ఎక్కువదూరం ప్రయాణించే 25 బస్సులను నడుపుతున్నారు. పరిస్థితి చాల ప్రశాంతంగా ఉన్నదని అధికారులు తెలుపుతున్నారు.

బ్రాడ్‌ఫర్డ్‌వద్ద ఘోర విమాన ప్రమాదం

40 మంది దుర్మరణం

బ్రాడ్‌ఫర్డ్ (పెన్సిల్వేనియా) డిసెంబరు 25

బ్రాడ్‌ఫర్ విమానాశ్రయానికి చేరువగా అగ్నిప్రమాదానికి గురైన ఒక ప్రయాణీకుల విమానం గత రాత్రి కూలిపోయిన ఫలితంగా అందులోని 40మంది మరణించినట్లు భావించ బడుతున్నది.

ఈ విమానం నిప్పంటుకొని విమానాశ్రయంలో దిగడానికి ప్రయత్నించి నేలకు గుద్దుకొన్నది.

ఈ ప్రమాదం జరిగిన రెండు గంటల తరువాతగానీ రక్షక సిబ్బంది ఈ ప్రాంతానికి చేరుకోలేక పోయారు. ఈ విమానంలో ప్రయాణిస్తున్న 18 మందిని కానె. బ్రాడ్‌ఫర్డ్ ఆస్పత్రులలో చేర్పించారు.

వీరిలో బ్రాడ్‌ఫర్డ్ ఆస్పత్రిలో చేర్పిన ముగ్గురు మగవారూ ఇద్దరు స్త్రీల పరిస్థితి మెరుగుగావున్నట్లు చెప్పబడుతున్నది. ఈ ఐదుగురిలో ఇద్దరు పసిపిల్లలు ఉన్నారు.

న్యూయార్క్ నరిహద్దుకు దక్షిణంగా కొద్ది మైళ్ళ దూరంలో ఈ ప్రమాదం జరిగింది. ఇక్కడ భారీగా హిమపాతం వున్నందున ప్రమాద ప్రాంతానికి రక్షణ సిబ్బంది వెంటనే చేరలేకపోయారు.

అనేక సంవత్సరాలుగా పనికిరాకుండా మూసివేసివున్న పాత రైలు మార్గాలగుండా రక్షణ సిబ్బంది ఈ ప్రాంతానికి చేరుకొన్నారు.

ఫిబ్రవరిలో సోవియట్ వాణిజ్య ప్రతినిధివర్గం రాక

న్యూఢిల్లీ, డిసెంబరు 25

1970-74 సంవత్సరాల దీర్ఘకాలిక వాణిజ్య ఒప్పందానికి తుదిరూపమివ్వడానికి సోవియట్ ప్రతినిధి వర్గం ఫిబ్రవరిలో న్యూఢిల్లీ రానున్నది.

ఉభయ దేశాల మధ్య 1969 వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేసి తిరిగి వచ్చిన ఆర్థిక మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ పి. సి. అలెగ్జాండర్ నిన్న ఇక్కడ ఈ విషయాన్ని చెప్పారు.

వచ్చే సంవత్సరం డిసెంబరు నాటికి తుది ఒప్పందం కుదురుతుందని చెప్పారు.

పెట్రో - కెమికల్స్, ఎరువుల పరిశ్రమ ప్రగతి ఒప్పందంక్రింద భారతదేశం యంత్రాలను దిగుమతి చేసుకోవచ్చునని ఆయన సూచనప్రాయంగా తెలియజేశారు.

సిద్దిపేట తాలూకాలో భూములున్నవారికే బంజరు పట్టాలు

హైదరాబాదు, డిసెంబరు 25

భూమిలేనివారికి బంజరు పంచి యివ్వమన్న ప్రభుత్వ ఆదేశాలను పురస్కరించుకొని, కొంతమంది అధికారులు పేదలకు యివ్వవలసిన భూమిని వారికి యివ్వక భూములున్న వారికే కొంతభూమి దక్కేలా చేయటము జరుగుతున్నది.

మెదక్ జిల్లా సిద్దిపేట తాలూకా ఎంతనవల్లి గ్రామములో బంజరు భూములు భూమి లేని నిరుపేదలకు పట్టాలివ్వటము పోయి అధికారులు భూములున్న వారికే బంజరు భూములనిస్తున్నారని ప్రభుత్వము రక్షణచేపలకు జరిగిన అన్యాయాన్ని, అక్రమాన్ని అరికట్ట వలసిందిగా ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు శ్రీ వై. వి. కృష్ణారావు, ప్రభుత్వ దృష్టికి తీసుకురావటము జరిగింది.

సిద్దిపేట తాలూకాలో జరిగిన అన్యాయాన్నిగురించి విచారణ జరిపించమని, విచారణలో ఎంకనపల్లి వాస్తవ్యులైన వీరపోతు వెంకటరెడ్డి, సుధాకరరెడ్డి, లను భూమిలేనివారిగా చిత్రించి వారిద్దరికి 5 ఎకరముల వంతున బంజరుభూమికి పట్టాలివ్వటము జరిగిందని విచారణలో వారిద్దరికి స్వంత భూమివున్నదని తేలిన తదుపరి వారికి ఇచ్చిన 5 ఎకరముల బంజరు పట్టాలను రద్దు చేయటముకూడా జరిగిందని, ఈ చర్యలకు బాధ్యులైన అధికారులపైన శిక్షణా చర్యలు తీసుకులటామని శ్రీ వి. ప్రభాకరెడ్డి (రెవెన్యూ సహాయకార్యదర్శి) శ్రీ కృష్ణరావుకు గతనెల 30 వ తేదీన తెలియ చేశారు.

సికిందరాబాద్ - వరంగల్ మధ్య మైక్రోవేవ్ సంబంధాలు

వరంగల్లు, డిసెంబరు 25

నాలుగవ పంచవర్ష ప్రణాళిక కాలంలో సికింద్రాబాద్, వరంగల్ మధ్య మైక్రోవేవ్ సంబంధాలు ఏర్పాటు చెయ్యబడతాయని టెలిగ్రాఫ్ శాఖ డైరెక్టరు శ్రీ పి. కె. రాయ్ చౌదరి నేడిక్కడ విలేకరులతో చెప్పారు. ఈ మైక్రోవేవ్ సంబంధాల ద్వారా ట్రంక్ ఫోన్ సౌకర్యాలు, నేరుగా డయల్ చేసి మాట్లాడే సౌకర్యాలు కలుగుతాయి.

కాజీపేటలో అనుబంధ ఎక్స్ఛేంజి కార్యాలయం ఒకటి ఏర్పాటు చెయ్యబడుతుందని కూడా ఆయన చెప్పారు.

రాబోయే ఆరుమాసాలకాలంలోకరీంనగర్ జిల్లాలో 7 కొత్త టెలిఫోన్ ఎక్స్ఛేంజి కార్యా

చతుర్థప్రణాళికలో కేంద్రరంగంపై పెట్టుబడి రు. 8,300కోట్లుమాత్రమే

ప్రధాని అధ్యక్షతన సమావేశమైన ప్రణాళికా సంఘ సమావేశం నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 24

కేంద్ర రంగంలో 1969 - 74 సంవత్సరాలకు నాల్గవ ప్రణాళికకుగాను రు. 8300 కోట్లు పెట్టుబడి పెట్టాలని నేడు ప్రణాళికా సంఘం నిర్ణయం చేసింది.

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి అధ్యక్షత వహించారు.

కేంద్ర ప్రభుత్వరంగంలో ఎంత పెట్టుబడి పెట్టాలని చాల కాలంగా ప్రణాళికా సంఘం, ఆర్థిక మంత్రిత్వశాఖ మధ్యనున్న వాదోపవాదాలు నేటితో సమసిపోయాయి.

నాల్గవ ప్రణాళికలో వార్షిక ప్రణాళికలు "ఆవరణ ప్రణాళికలు"గాను వినికిఆదేశంగా నాల్గవ ప్రణాళిక "సూదనాత్మక" ప్రణాళికగా వుండాలని డాక్టరు గాడ్గిల్ ప్రతిపాదించిన రాజీ ప్రతిపాదన మూలంగా ఈ నిర్ణయంపై ఏకాభిప్రాయం కుదిరింది.

ముప్పై ఐదు నిముషాలపాటు జరిగిన ఈ సమావేశంలో నాల్గవ పంచవర్ష ప్రణాళికలోని మొదటి సంవత్సరానికి రు. 1385 కోట్లు ఖర్చుచేయాలని తీర్మానించడం జరిగింది. ఇది ప్రస్తుతం వార్షిక ప్రణాళికపై ఖర్చుచేయబడుతున్న మొత్తానికి సమానం. కేంద్రరంగంలోని పెట్టుబడులను కేంద్రపాలిత ప్రాంతాలపై కూడా ఖర్చు చేయవలసి వుంటుంది.

నాల్గవ ప్రణాళికలోని వార్షిక ప్రణాళికకు తోడాయించే మొత్తాలను ఎప్పటికప్పుడు వర్తమానం చేసుకోవాలని నిర్ణయం జరిగింది.

కేంద్ర, రాష్ట్రాల్లో వస్త్రిక్ రంగంలోపెట్టే పెట్టుబడి ప్రస్తుతం రాష్ట్రాలతో ప్రణాళికా సంఘం జరుపుతున్న చర్చలు ముగిసిన తరువాత స్పష్టమౌతుంది. ఈ చర్చలు వచ్చే జనవరి మొదటి వారంలో ముగుస్తాయి. 1969-70 వార్షిక ప్రణాళికపై పెట్టుబడి నిర్ణయంచేస్తే జనవరి మాసాంతానికి జరుగుతుంది.

కేంద్ర రంగానికి రు. 8,300 కోట్లు కేటాయించినది పోగా రాష్ట్రాలకుగాను నాల్గవ ప్రణాళిక కాలంలో కేంద్ర సాయం రు. 3500 కోట్లు లభిస్తుంది. ఈ విధంగా ప్రణాళికలో కేంద్రం మొత్తం పెట్టుబడి రు. 11800 కోట్లకు పెరుగుతుంది.

నేటి నిర్ణయం ప్రకారం నాల్గవ ప్రణాళికా చిత్తుముసాయిదాను ప్రణాళికా సంఘం తయారుచేయవలసి వుంటుంది. ప్రస్తుతం రాష్ట్రాలలో ప్రణాళికా సంఘం జరుపుతున్న సంప్రతింపులను కూడా ఈ ముసాయిదా తయారీలో గణనలోకి తీసుకోవలసి వుంటుంది.

ఈ ముసాయిదాను జాతీయ అభివృద్ధి సమితికి 1969 జనవరి మాసాంతంనాటికి ప్రణాళికా సంఘం సమర్పించాలి.

నేటి సమావేశానికి పూర్వం ప్రధాని, ఉప ప్రధానితోనూ, డాక్టర్ గాడ్గిల్‌తోనూ సమాలోచనలు జరిపారు

నాల్గవ ప్రణాళికపై పెట్టుబడి నిర్ణయం మాత్రం జరిగింది. దానిని వివిధ అభివృద్ధి రంగాలలో ఏ పరిమాణంలో ఖర్చు పెట్టాలనే నిర్ణయంమాత్రం జరుగలేదు. వివిధమంత్రిత్వశాఖలతో సంప్రదించి రెండు మూడువారాల్లో ఈ కేటాయింపులపై నిర్ణయం తీసుకోబడుతుంది.

ప్రైవేటు రంగంపై ఎంతమొత్తం పెట్టుబడి పెట్టాలనే నిర్ణయం మాత్రం ప్రణాళికా సంఘం వేయలేదు. లోగడ రు 10200 కోట్ల పెట్టుబడిపెట్టాలని ఆమోదింపబడింది.

అఖిల భారత పత్రికా సంపాదకుల స్థాయీ సంఘ ఎన్నిక

కార్యదర్శిగా శ్రీ సుబ్రహ్మణ్యం

బెంగుళూరు, డిసెంబరు 24

అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభ నూతన స్థాయీ సంఘం నిన్న యిక్కడ సమావేశమై శ్రీ కె. సుబ్రహ్మణ్యం (పి. టి. ఐ, ఢిల్లీ) ని ప్రధాన కార్యదర్శిగాను, శ్రీమతి ముకుళ్ బెనర్జీని కోశాధికారిగాను ఏకగ్రీవంగా తిరిగి ఎన్నుకొంది.

స్థాయీ సంఘ సభ్యులుగా యీ క్రింది వారు ఎన్నుకోబడ్డారు:

శ్రీ ఆర్. ఆర్. దివాకర్, సంయుక్త కర్నాటక్, బెంగుళూరు.

శ్రీమతి ఎస్. కె. బాను, హిందుస్తాన్ స్టాండర్డు, కలకత్తా.

శ్రీ టి. ఎ. సుబ్రహ్మణ్యం, మద్రాసు మెయిల్.

శ్రీ ఎ. జి. షోరీ, నాగపూర్ టైమ్స్.

శ్రీ కె. సుబ్రహ్మణ్యం పి. టి. ఐ. ఢిల్లీ.

శ్రీ ఆర్. మాధవన్‌నాయర్, ట్రిబ్యూన్, అంబాలా.

శ్రీ ఎస్. ఎన్. ఘోష్, వయనీర్, లక్నో.

శ్రీ సతీష్ కారతి, అస్సాం ట్రిబ్యూన్.

శ్రీ శుభదీప్‌నాయర్, రెపిడెంట్ ఎడిటర్, స్టేట్స్‌మన్, న్యూఢిల్లీ.

శ్రీ బి. పి. అగర్వాల్, హిందూస్తాన్ సమాచార్.

శ్రీ బి. ఎస్. ఎన్. మల్లయ్య, విక్రమ, బెంగుళూరు.

శ్రీ యుర్‌వీర్, మిలాప్, హైదరాబాద్.

శ్రీ బి.ఎన్. అజాద్, ఇండియన్ నేషన్, పాట్నా.

శ్రీ ఖుస్రో దిర్మానీ, విశ్వవిసాదీ, ఢిల్లీ.

శ్రీ జోకిమ్ అల్వా పోరమ్, బొంబాయి.

శ్రీ యాదవ్‌రావ్, తరుణభారత్, లక్నో.

శ్రీ వీరేంద్ర, ప్రతాప్, జలంధర్.

శ్రీ కె. జి. జహీనీ నియానస్ జదీద్, కాన్పూర్.

శ్రీ మానిక్ సింగ్ నరాంగ్, ఫతే, ఢిల్లీ

శ్రీమతి ముదుల్ బెనర్జీ, విమెన్ అండ్ వార్స్, న్యూఢిల్లీ.

శ్రీ కె. ఆర్. పట్టాభిరామన్, దెక్కన్ క్రానికల్, హైదరాబాద్.

నక్సల్‌బరీవాదులను రాజకీయ ఖైదీలుగా పరిగణన

ప్రభుత్వం పరిశీలిస్తుందని రాజ్యసభలో చావన్ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 24

రాజకీయ ఖైదీలుగా తమనుకూడ పరిగణించాలని నక్సలీబరీ వాదులు చేస్తున్న డిమాండ్‌ను పరిశీలించడం జరుగుతుందని దేశీయ వ్యవహారాలశాఖామంత్రి శ్రీ వై. బి. చావన్ నిన్న రాజ్యసభలో తెలియచేశారు.

నక్సల్‌బరీ వాదులకుకూడా రాజకీయమైన స్థాయిని యివ్వాలని ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ డి యల్. సేన్, శ్రీ భూపేష్ గుప్తా (కమ్యూనిస్టు) శ్రీ ఎ. సి. జట్టర్జీ (మార్క్సిస్టు)లు కోరారు. ఈ విషయమై శ్రీ కానుసన్యాల్, శ్రీ జంగల్ సంతాల్ యింకా ఇతరులుచేస్తున్న నిరాహారదీక్షను ప్రస్తావించి, వారిచే దీక్షను విరమింపచేసేందుకు తోడ్పడ్డం చేసుకోవలసిందిగా సభ్యులు శ్రీ చావన్‌ను కోరారు.

ఈ విషయమై తనకు పూర్తి నివేదిక అందలేదని, అయితే అంతకుపూర్వమే యీ విషయమై తమ కొంత విచారించానని శ్రీ చావన్ తెలియచేశారు. తనకు అందిన సమాచారంతో ప్రభుత్వ నిర్బంధంలోవున్న నక్సల్‌బరీ వాదులకు రాజకీయస్థాయి ఇవ్వ[illegible]ట్లుగా తెలియచేయబడిందని శ్రీ చావన్ [illegible]న్నారు. సభ్యులు ప్రభుత్వ దృష్టికి తెచ్చి[illegible]నవలన ప్రభుత్వం యీ విషయమై పరి[illegible]స్తుందని, అయితే శ్రీ సన్యాల్, తదితరులు నిరాహారదీక్ష విరమణకై సభ్యులు కృషిచేయాలని ఆయన కోరారు.

అపోలో ప్రయోగంపై పలువురి వ్యాఖ్యలు

అభినవ అంతరిక్ష కొలంబస్‌లకు బ్రిటన్ జేజేలు

లండన్, డిసెంబరు 24

అపోలో-8 నేడు చంద్రుని కక్ష్యలో ప్రవేశించగానే చంద్రమండలంలో ప్రవేశించిన తొలి అంతరిక్ష యాత్రికులకు బ్రిటన్ జేజేలు పలికింది

బ్రిటిష్ అంతర్గ్రహయాన సంఘ ఉపాధ్యక్షుడు కెనెత్ గ్యాట్లండ్ యీఅపూర్వ విజయాన్ని యీ క్రింది విధంగా వర్ణించాయి:

అభినవ కొలంబస్సుల వంటి సాహసిక అంతరిక్ష యాత్రికులకు మా జేజేలు

మానవజాతిని తన ఒడిలో పెట్టుకుని లాలించే భూమాతవీరి యీవిజయం మూలంగా బ్రహ్మాండమైన నక్షత్రాల నడుమ చిన్న గోళంగా మారిపోయింది.

మన కండ్లముందు అవిష్కరింపబడిన యీ నూతన అంతర్గ్రహయానయుగం విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాలనే కాక మానవ తత్వశాస్త్రాన్నికూడా మార్చివేయ్యబోతోంది.

మానవ మేధస్సు యీనాడు కొత్త అనుభవాన్ని గడించి, నూతన ఆవిష్కారం, పరిశోధన రంగాల్లో ఉన్నత శిఖరాలనందుకుంది.

సిభ్రమగొలిపే విజయం

శ్రీ విక్రమ్ సారాభాయ్

అహ్మదాబాద్, డిసెంబరు 24

అపోలో-8 చంద్రుని కక్ష్యలోనికి ప్రవేశించిందని వినగానే భారత అణుశక్తి సంస్థ అధ్యక్షుడు శ్రీ విక్రమ్ సారాభాయ్ 'విభ్రమగొలిపే విజయం' అని అభివర్ణించారు.

భారతీయ విజ్ఞానశాస్త్ర అకాడమీ వార్షిక సమావేశం సందర్భంగా యిక్కడ ఉన్న నోబెల్ బహుమతి గ్రహీత శ్రీ సి.వి. రామన్ యీ విషయమై అభిప్రాయం వెలిబుచ్చటానికి నిరాకరించారు.

"అద్భుత విజయం"

శ్రీ కె. ఆర్. రావ్

అహ్మదాబాద్, డిసెంబరు 24

స్థానిక ఉపగ్రహప్రయోగ కేంద్రం డైరెక్టరు వింగ్ కమాండర్ శ్రీ కె. ఆర్. రావ్ "ఇది అద్భుత విజయం, అంతరిక్ష శాస్త్రంలో యీ బృహత్తర విజయాన్ని అధిగమించడం కష్టసాధ్యం" అన్నారు.

"మహావిజయం"

డాక్టర్ భగవంతం

న్యూఢిల్లీ, డిసెంబరు 24

అమెరికన్ అంతరిక్ష యాత్రికులు చంద్రుని కక్ష్యలోకి ప్రవేశించారన్న విషయం వినగానే సుప్రసిద్ధ భౌతిక శాస్త్రవేత్త, కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ శాస్త్రీయ సలహాదారు డాక్టర్ నూతిభగవంతం "ఇది మహా విజయం" అన్నారు.

సోవియట్ శుభాకాంక్షలు

మాస్కో, డిసెంబరు 24

చంద్రుని కక్ష్యలో అపోలో చోదకులు ప్రవేశించిన వార్తను ప్రసారం చేస్తూ అపోలో-8 యాత్రికులకు మాస్కో రేడియో శుభాకాంక్షలు తెలిపింది. వారు సురక్షితంగా భూమికి తిరిగి రావాలన్న ఆకాంక్షను బహుశా శాస్త్రజ్ఞులు అల్లామనెబిల్ చెలిబుచ్చినట్లు ఆ రేడియో ప్రసారం చేసింది.

ఇటలీ, బ్రిటన్, ఫ్రాన్స్, హాలెండ్, ఆస్ట్రేలియా దేశాల ప్రజలు యీ అపూర్వ విజయం వినగానే తమ తమ పనులను వదలి టెలివిజన్ సెట్లముందు గుమిగూడినట్లు వార్తలందాయి.

"తాము పట్టిన కుందేటికి మూడే కాళ్ళు"

లండన్, డిసెంబరు 24

అపోలో-8 యాత్రికులు వంపిన చంద్రమండల చిత్రాలను టెలివిజన్‌లో చూసిన తర్వాత, బ్రిటన్‌లోని "భూమి బల్ల పరుపుగానే ఉంది" అని వాదించే సంఘ సభ్యులు తమ నమ్మకాన్ని గురించి పునరాలోచించవలసిన తరుణం ఆసన్నమైనట్లు భావిస్తున్నారు.

ఇంతకాలం యీ సంఘ సభ్యులు చంద్రుడూ, సూర్యుడూ కూడా ఉత్తరధృవం చుట్టూ పరిభ్రమించే ఏవో రెండు చిన్న వస్తువులని తలుస్తూండేవారు. అలాంటిది. ఇప్పుడు అపోలో-8 లో ముగ్గురు అమెరికన్ అంతరిక్ష యాత్రికులూ చంద్రునిచుట్టూ జరుపుతున్న విన్యాసాలు వారి దుర్భ్రమలను తుప్పును రాల్చినట్లు రాల్చివేశాయి.

అపోలో 8 ప్రయోగింపబడిన మరుక్షణం నుండీ దాని గమనంవల్ల యీసంఘ సభ్యులు యితరు లందరికన్న అధిక అనుకూలురనున్నారని సంఘ ప్రధాన కార్యదర్శి కామ్యూల్ పెంటన్ చెప్పారు.

భూమికి సంబంధించిన స్పష్టమైన చిత్రాలుపంపి, అందులో అమ్మ బందాలా కనపడకుండా ఉండి చిత్రం అంతటా దృశ్యాన్ని చూపకపోతే భూమిగుండ్రంగా ఉన్నదని మేము అంగీకరిస్తాం. అంతవరకు భూమి చదునుగా ఉందని పోరాటం జరుపుతూనే ఉంటాం అని పెంటన్ చెప్పారు.

పారిశ్రామిక వివాదాల సత్వర పరిష్కార మార్గాలు

హైద్రాబాద్‌లో చర్చలు

హైదరాబాద్, డిసెంబరు 24

ఉద్యోగులకు, యజమానులకు మధ్యనున్న వివాదాలను, వైమనస్యాలను పరిష్కరించుకునేందుకు అవసరమయిన చర్యలను తీసుకోవాలని, ఈ నెల 20 వ తేదీన ఇక్కడ జరిగిన కార్మికుల యూనియన్ల, యజమానుల ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, రాష్ట్ర కార్మిక శాఖామంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి అన్నారు.

ఈ సమావేశానికి ప్రభుత్వ, ప్రయివేటు రంగాల ఫ్యాక్టరీలకు సంబంధించిన ప్రతినిధులు, ప్రభుత్వ కార్యదర్శులు, ఎ. ఐ. టి. యు సి; ఐ.ఎన్.టి.యు సి; హెచ్.ఎం ఎస్. కార్మికసంఘ ప్రతినిధులు హాజరయ్యారు.

పారిశ్రామిక శాంతి, ఉత్పత్తిపెంపుదలను పెంచేందుకు తీసుకోవలసిన చర్యలపై అభిప్రాయాలను తెలియజేసేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది. సమావేశంలో ట్రేడ్ యూనియన్ కార్యక్రమం అమలు, ఉమ్మడి సంప్రతింపులు, మధ్యవర్తి తీర్పు, ప్రవర్తన నియమావళి, క్రమశిక్షణ నియమావళి, సమ్మెలు, లాకౌటులు జరుపటానికి కారణభూతమైన ఏకపక్ష నిర్ణయాలపై చర్చలు జరిగాయి.

కార్మిక సమస్యలవల్ల తమ పైభరిని పెద్ద ఫ్యాక్టరీల మేనేజిమెంట్లు మార్చుకోవాలని, కార్మికుల యూనియన్‌లలో స్థానిక నాయకుల పాత్రను ప్రోత్సహించాలని సమావేశంలో సూచించారు. ఉమ్మడి సంప్రతింపులు జరిపేందుకు కాలపరిమితి 2 నెలలకు మించి వుండరాదని, అయితే, ఉభయ పక్షాలు కోరినట్లయితే, కాలపరిమితిని పెంచవచ్చని కూడా సూచించడం జరిగింది.

కార్మికశాఖ అనుసరించేందుకు స్వచ్ఛమైన విధానాన్ని రూపొందించాలని కార్మిక యూనియన్ల ప్రతినిధులు సూచించారు. మెజారిటీ యూనియన్‌ను గుర్తించే విషయమై రహస్య బ్యాలట్ పద్ధతిని ప్రవేశపెట్టాలని, తన సభ్యత్వాన్ని చెల్లించుకున్న వారికి మాత్రమే ఓటింగ్ హక్కును ఇవ్వాలని కూడా సూచించడం జరిగింది. ఉమ్మడి సంప్రదింపులు జరిపేందుకు అన్ని రకాలుగా ప్రోత్సాహాన్నివ్వాలని కూడ యూనియన్ ప్రతినిధులు సూచించారు. పారిశ్రామిక వివాదాలను త్వరగా పరిష్కరించుకునేందుకు ప్రభుత్వం పారిశ్రామిక వివాదాల చట్టాన్ని సవరించి ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటుచేయాలని కూడ కొంతమంది ట్రేడ్ యూనియన్ నాయకులు సూచించారు. వివిధ కారణాలను నరైన పద్ధతిలో అమలుపరచక పోవటం కూడ వివాదాలకు కారణమని కొంతమంది ప్రతినిధులు పేర్కొన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ కె. వి. నారాయణరెడ్డి ప్రసంగిస్తూ పారిశ్రామిక శాంతిని కాపాడేందుకు కృషి చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం కొరకు, కార్మికుల సంక్షేమంకొరకు కూడ కృషి చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

గతంలో పారిశ్రామికశాంతిని నెలకొల్పేందుకు వివిధకార్మికసంఘాలు, తమక్రమశిక్షణాన్ని నిర్వర్తించినందుకూ అభినందిస్తూ, దీర్ఘకాల జాతీయ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రవర్తించాలని శ్రీ నారాయణరెడ్డి అన్నారు. దేశం మొత్తానికి సంబంధించి, కార్మిక విధానాన్ని జాతీయ లేబర్ కమిషన్ తన నివేదికను సమర్పించిన తరువాతనే రూపొందుతుందని శ్రీ రెడ్డి అన్నారు.

రొడీషియా వెళ్ళే సరకుల ఓడ స్వాధీనానికి డిమాండ్

ఆగ్నేయాసియా దేశాలకు ఉథాంట్ విజ్ఞప్తి

ఐ. రా. స. డిసెంబరు 25

రొడీషియాకు చెందినదని అనుమానించబడుతున్న క్రోమియం ముడిఖనిజాన్ని తీసుకువెళుతున్న నౌకను స్వాధీనం చేసుకొనవలసినదిగా ఐ. రా. స. ప్రధాన కార్యదర్శి ఉథాంట్ అనేక ఆగ్నేయాసియా దేశాలను, జపాన్‌నూ కోరాడని దౌత్యవర్గాలవారు మొన్న యిక్కడ చెప్పారు.

ఒక దచ్చి నౌకలో ఈ సరకు పోర్చుగీసు జాంబియా రేవు బీరామంది ఆగ్నేయాసియా మార్గంగా పయనిస్తూ వుందని. క్రిస్మస్ రోజునాటికి యిది మలేషియా జేరగలదని యీ వర్గాలవారు చెప్పారు.

ఈ సరకుల రవాణాకు పూనుకున్న నౌకా సంస్థపై దర్యాప్తు తీసుకొనవలసినదిగా కూడా ఉథాంట్ దచ్చి ప్రభుత్వాన్ని కోరారు.

బందరులో కుటుంబ నియంత్రణ పక్షోత్సవం

విజయవాడ, డిసెంబరు 24

బందరులో కుటుంబ నియంత్రణ పక్షోత్సవ సందర్భంగా ఇంటింటికి ప్రచారం జరిగింది. చలనచిత్రాలు ప్రదర్శించబడ్డాయి. ఈ నెల 20 న పట్టణ టౌన్ హాలులో ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభకు బందరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వాయునందనరావు అధ్యక్షత వహించారు. మున్సిపల్ అధ్యక్షులు శ్రీ వేణుగోపాలరావు ప్రారంభోపన్యాసం చేశారు. కృష్ణాజిల్లా వైద్యాధికారి శ్రీ పి. అర్జునరావు, శ్రీ శ్రీధరలు ప్రసంగించారు.

కుటుంబ నియంత్రణను గురించి వివరించే చిత్రపటాలతో కూడిన ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. అనంతరం జననోదయం అనే నాటకం. కుమారి వరలక్ష్మి భరతనాట్యం జరిగాయి. జిల్లా డిప్యూటీ వైద్యాధికారి శ్రీ నాగభూషణరావు వందన సమర్పణ చేశారు.

విజయవాడ నుండి కరీంనగర్‌కు ఆర్. టి. సి. బస్సు

విజయవాడ, డిసెంబరు 24

విజయవాడనుండి కరీంనగర్‌కు ఆర్. టి. సి. రాత్రి ఎక్స్‌ప్రెస్ ఈ నెల 26 నుండి ప్రారంభింపబడుతుంది.

కరీంనగర్ నుండి 25వ తేదీనుండి విజయవాడకు సర్వీసు ప్రారంభమౌతుంది.

ఈ సర్వీసు ద్వారా ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాలతో విజయవాడకు నేరుగా రవాణా సంబంధాలు ఏర్పడుతాయి.

విజయవాడ నుండి రాత్రి పదిగంటలకు బయలుదేరి కరీంనగర్‌కు మరుసటిరోజు ఉదయం 8-30 గంటలకు చేరుకుంటుంది.

కరీంనగర్‌నుండి రాత్రి 9 గంటలకు బయలుదేరి ఉదయం 6-30 గంటలకు విజయవాడ చేరుకుంటుంది.

బీహారులో తిండి గింజల ధరల మాంద్యం

శ్రీ జయప్రకాశ్ ఆందోళన

పాట్నా, డిసెంబరు 24

బీహారులో ఆహారధాన్యాల ధరల మందగింపు యింకా కొనసాగడంపై సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు ఆందోళన వ్యక్తం చేశారు.

రాష్ట్రంమధ్య ఆహారధాన్యాల తరలింపుపై నిషేధాన్ని తొలగించమని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

గత మూడు నెలలుగా బియ్యం ధరలు తగ్గిపోయాయనీ. పరిస్థితిని యీ విధంగానే వదిలిపెడితే రైతులను నిరుత్సాహపరుస్తుందనీ, ఫలితంగా వ్యవసాయ అభివృద్ధి మందగిస్తుందని అన్నారు.

ఎరువులు, మంచి విత్తనాలు, క్రిమిసంహారక మందులు, పద్యుత్పత్తి ధరలు విపరీతంగా వుంటున్న దృష్ట్యా, ఆహారధాన్యాల ధరల తగ్గింపు పరిస్థితిని తీవ్రతరం చేస్తుందని ఆయన అన్నారు.

రైతాంగం హతాశులై తమ పిలవలను అమ్మివేస్తున్నారనీ, వడ్డీవ్యాపారస్తులకుయితే లాభకరమనీ అధిక ఉత్పాదనను దెబ్బ తీస్తుందనీ చెప్పారు.

కళ్ళద్దాల ఫ్యాక్టరీకి కేంద్ర మంత్రి హామీ

న్యూఢిల్లీ, డిసెంబరు 24

ప్రభుత్వ రంగంలో కళ్ళ అద్దాల ఫ్యాక్టరీని స్థాపించాలని ప్రభుత్వం చేసిన నిర్ణయం వలన తలెత్తిన సమస్యలను ప్రభుత్వం పరిశీలించేందుకు కృషి సల్పుతుందని పరిశ్రమల శాఖా స్టేట్ మంత్రి శ్రీ రఘునాథ రెడ్డి, కళ్ళ అద్దాల తయారీ ఫ్యాక్టరీ యజమానులకు హామీ నిచ్చారు.

చిన్న తరహా పరిశ్రమలలో ప్రభుత్వ నిర్ణయంవల్ల కొంత వివాదం ఏర్పడిందని అందువలన ప్రభుత్వం తన నిర్ణయంపై పరిశీలన జరుపుతున్నదని శ్రీ రెడ్డి అన్నారు. ప్రజలు ఎక్కువగా ఉపయోగిస్తున్నందువలన నాణ్యమైన కళ్ళద్దాలను తయారు చేయాలని ఆయన ఉత్పత్తిదారులను విజ్ఞప్తి చేశారు

ఇండియన్ స్టీల్ కంపెనీ వ్యవహారాలు

తమ మంత్రిత్వశాఖ పరిశీలించినట్లు ఫకృద్దీన్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 24

ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్‌కంపెనీపై చేయబడిన వివిధ నేరారోపణలను తమ మంత్రివర్గం పూర్తిగా పరిశీలించిందని పార్లమెంటు సంప్రతింపుల సంఘానికి పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ ఫకృద్దీన్ అలీ అహమ్మద్ నిన్న చెప్పారు.

పరిశీలనలు పూర్తి అయిన విమ్మట ఒక అభిప్రాయానికి వస్తామని ఆయన అన్నారు.

ప్రస్తుత దశలో పై అంశంపై ప్రకటనలు చేయదలచుకోలేదని అన్నారు.

పై కంపెనీ వ్యవహారాలలో పరిశీలనకు ప్రభుత్వం ఉత్తరువు చెయ్యాలని శ్రీ సి. సి. దేశాయ్ ప్రశ్నించగా మంత్రి పై విధంగా అన్నారు.

ఎగుమతి బ్యాంకుల ఏర్పాటుకు సూచన

వాణిజ్యమండలి ప్రతినిధివర్గం చే

న్యూఢిల్లీ, డిసెంబరు 25

ఎగుమతులకు పెట్టుబడి కల్పించే నిమిత్తం భారతీయ ఎగుమతి బ్యాంకీలను ఏర్పాటు చేయాలని మలేషియాలో పర్యటించి వచ్చిన భారతీయ వాణిజ్యమండలి ప్రతినిధివర్గం సూచించింది.

ఉమ్మడిగా స్థాపించదలచుకున్న సంస్థలకు, ఫ్యాక్టరీలకు అవసరాలను కల్పించేందుకు ఈ బ్యాంకులు అవసరమైన పెట్టుబడులు పెట్టేందుకు అవకాశం వుంటుందని ప్రతినిధివర్గం సూచించింది. ఎగుమతులబ్యాంక్‌ను స్థాపించడంలో మొదటిదశగా భారత పరిశ్రమల అభివృద్ధి బ్యాంక్‌ను విస్తృతం చేయాలని ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో ప్రతినిధివర్గం సూచించింది.

ఉమ్మడి సహకారంతో ఫ్యాక్టరీలను నెలకొల్పే అవకాశాలపై ప్రస్తావిస్తూ, ప్రభుత్వం నడిపింపుల విధానాలను అమలుపరచాలని, దనరువంలో చెల్లింపులకు అవకాశం ఇవ్వాలని ప్రతినిధివర్గం సూచించింది. రెండు దేశాలలో సమ్మతులు చెల్లింపనవసరంలేకుండ వుండేవిధంగా మలేషియాతో ఒక ఒప్పందం చేసుకోవాలని, భారతీయ,మలేషియా ఎగుమతిదార్లు, యంత్రాలను, తదితర వస్తువులను ఎగుమతి చేసేందుకు ఇటువంటి ఒప్పందం ప్రోత్సాహిస్తుందని ప్రతినిధివర్గం పేర్కొన్నది.

అభ్యర్థులకు ఎన్నికల సమాచార పుస్తకం

ఎన్నికల సంఘం ప్రచురణ

న్యూఢిల్లీ, డిసెంబరు 24

లోకసభ, శాసనసభ ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థులకు సమాచారాన్నిచ్చే ఒకచిన్న పుస్తకాన్ని ఎన్నికల సంఘం ప్రచురించింది.

ఈ పుస్తకంలో ప్రజా శాసనాలు, వాటి వివరాలు పొందపరుచబడ్డాయి.

చంద్రునిపై కాలూనటం త్వరలోనే సాధ్యమా ?

లోర్డల్‌బ్యాంక్, డిసెంబర్ 24

కొద్దినెలల్లోనే మానవుడు చంద్రునిపై కాలూనటం సాధ్యమన్న అభిప్రాయాన్ని జోర్డల్ బ్యాంక్‌లోని బ్రిటిష్ నక్షత్ర పరిశోధనశాల డైరెక్టర్ సర్ బెర్నార్డ్ లోవెల్ నేడిక్కడ వెల్లడించారు.

మానవజాతి చరిత్రలో ఈ ఘటన సువర్ణాక్షరాలతో లిఖింపబడుతుందని ఆయన పేర్కొన్నారు. అయితే, అపోలో-8 యాత్రికులు వంపిన ఫొటోలు మాత్రం మానవ విజ్ఞానాభివృద్ధికి ఏమంత తోడ్పడవని ఆయన చెప్పారు.

మానవుడు చంద్రునిపై కాలూని, అక్కడి శిలలను తీసుకువచ్చిన నాడే యార్థ పరిశోధనలు సాధ్యపడుతాయని సర్ లోవెల్ అన్నారు.

అపోలో-8 యాత్రికుల అపూర్వ సాహసాన్ని సర్ బెర్నార్డ్ కొనియాడి అత్యంత ప్రమాదభరితమైన ఈ యాత్ర ప్రముఖ ఇంజనీరింగ్, సాంకేతిక విజయంగా వర్ణించి జరుపుతుం చన్నారు.

చంద్రునిపై కాలూనేందుకు అనువైన ప్రదేశాలు

హాస్టన్, డిసెంబరు 24

చంద్రునిపై దిగేందుకు అనుకూలమైన తక్కువ స్థలాలు ఐదింటిని అపోలో చోదకులు ముగ్గురూ ఎన్నికచేశారు.

అందులోని అతిదక్కని స్థలానికి వ్యోమగాములో ఒకరైన జేమ్సులోవెల్ "మౌంట్ మెరిలిన్" అని ఆయన భార్య పేరును పెట్టుతున్నట్లు భూమిపైకి సందేశం పంపారు.

సంవత్సరంపాటు మానవులపై వాయు దిగ్బంధన ప్రయోగం

దీర్ఘకాల అంతరిక్ష ప్రయాణానికి అనువుగా సోవియట్ శాస్త్రజ్ఞుల కృషి

మాస్కో, డిసెంబరు 24

ముగ్గురు రష్యన్ శాస్త్రజ్ఞులు గత ఒక సంవత్సరంపాటు గాలిచొరని గృహంలో గడిపి యిటీవలే బయటకు వచ్చారు. దీర్ఘకాల అంతరిక్ష ప్రయాణ ప్రభావం మానవులపై ఎలా ఉంటుందో చూడటమే యీ ప్రయోగం ఉద్దేశమని సోవియట్ అధికార వార్తాసంస్థ టాస్ నేడు తెలియజేసింది.

రష్యన్ శాస్త్రజ్ఞులు తాము విడిచిన మూత్రాన్ని తిరిగి శుద్ధిచేసి త్రాగేందుకు వాడారనీ, దప్పులలో నింపబడిన ఆహారం తిన్నారనీ, దాహ్య ప్రపంచంతో వారికి గల సంబంధం టెలివిజన్, టెలిఫోన్లద్వారా మాత్రమేననీ టాస్ తెలియజేసింది.

సోవియట్ అంతరిక్ష కార్యక్రమంలో ఒక భాగంగా జరిగిన యీ ప్రయోగం పూర్తిగా దిగ్విజయమైందనీ, ముగ్గురు శాస్త్రజ్ఞులూ బాగా ఆరోగ్యంగా ఉన్నారనీ, టాస్ వార్తా సంస్థ తెలిపింది.

డాక్టర్ హెర్మన్ మానోవ్‌త్సేవ్, జీవ శాస్త్రజ్ఞుడు ఆండ్రి బొకోబ్, సాంకేతిక శాస్త్రజ్ఞుడు బోరిస్ ఉలిబిషేవ్‌లు 1967 నవంబరు 8 న ప్రారంభించిన యీ ప్రయోగం ఒక సంవత్సరం తర్వాత పూర్తయిందని టాస్ తెలిపింది.

గాలి చొరని ఆ యింటిలో కాపురముండే ఒక హాలూ, ఒక చిన్న తోట ఉన్నాయనీ ఆ యింటికి ఎయిర్ కండిషనింగ్, సెప్టిక్ ట్యాంక్, యూరినల్ వగైరా సౌకర్యాలున్నాయనీ, శరీర పరిస్థితిని పరీక్షించే పరికరాలు కూడా అమర్చబడ్డాయనీ టాస్ తెలియజేసింది.

రెవిన్యూమంత్రి వద్దకు గుంటూరుజిల్లా రైస్ మిల్లర్ల రాయబారం

హైదరాబాదు, డిసెంబరు 24

గుంటూరు జిల్లాలో నాల్గు తరుణంలో వర్షాభావం, కోతల తరుణంలో అకాలవర్షాలు సంభవించాయనీ. అందుచేత ధాన్యసేకరణను దాగా తగ్గించాలనీ గుంటూరు జిల్లా రైస్ మిల్లర్ల ప్రతినిధి వర్గం నేడు రెవిన్యూమంత్రి శ్రీ వి.వి.రాజును కడనుకొని విజ్ఞప్తిచేశారు.

గుంటూరుజిల్లాలో మిల్లర్లనుండి 62,000 టన్నుల ధాన్యం సేకరించడం అసాధ్యమని వారు సమర్పించిన మెమొరాండంలో తెలిపారు.

మిల్లర్లకు వర్తకులకు మధ్య దళారీగా వున్న దళహార కార్పొరేషన్‌ను రద్దు చెయ్యాలని కోరారు.

ప్రైవేటు రైస్ మిల్లర్లకు, సహకార రైస్‌మిల్లులకు మధ్య వివక్ష ప్రదర్శించబడుతోందనీ.అట్టివివక్షకు స్వస్తిచెప్పాలనీ వారు మరో మెమొరాండంలో కోరారు.

శ్రీశైలం ప్రాజెక్టుకు రు. 60 లక్షల కేటాయింపు

హైదరాబాదు, డిసెంబరు 24

నిధులు లేక నిలిచిపోయిన శ్రీశైలం ప్రాజెక్ట

ఆసియా టెన్నిస్‌లో

రుమేనియా కెప్టెన్ సోబ్లెజ్ ఓటమి

కలకత్తా, డిసెంబరు 24

నేడిక్కడ జరిగిన ఆసియా లాన్ టెన్నిస్ పోటీలో భారతీయ డేవిస్ కప్ క్రీడాకారుడు జైదీప్ ముఖర్జీ 6-1, 6-1, 6-4 స్కోరుతో రుమేనియా జట్టు కెప్టెన్ జి. సోబ్లెజ్‌ను ఓడించాడు.

మరొక పోటీలో మొదటి స్థాయి భారతీయ క్రీడాకారుడు ప్రేంజిత్ అవలీలగా 6-1, 6-1, 6-1 స్కోరుతో రామసుబ్రమణ్యంను ఓడించాడు.

జూనియర్ ఆసియా చాంపియన్ గౌరవ్ మిశ్రా ప్రెంచి ఆటగాడు దెనియల్ మోరెను ఓడించాడు.

స్త్రీల సింగిల్సు పోటీలో కుమారి కిరాన్ పెళ్వారి 6-2, 6-2. స్కోరుతో శ్రీమతి రీనేను ఓడించి భారతీయ నెం.1 క్రీడాకారిణి విజయపు వసంత్‌తో అదేందుకు అర్హతను సంపాదించుకున్నది.

ఈ రోజు జరిగిన మరికొన్ని పోటీల వివరాలు:

పురుషుల సింగిల్సు: యం. దెనియల్ 6-4, 6-0, 6-1 స్కోరుతో ఎ. సి. ఖాన్‌ను ఓడించాడు. రిబార్‌జెక్ 6-0, 6-1, 6-4 స్కోరుతో వెంకటరావును ఓడించాడు. మర్మురిజు 6-0, 6-4, 3-1 స్కోరుతో యస్. అక్బారిని ఓడించాడు. నావోవిక్కి 6-1, 6-2, 6-3తో అనిల్‌రిక్కిని ఓడించాడు.

పురుషుల డబుల్సు: యం. అవారి, ఎ. వారిలు 6-3, 6-4, 6-4 స్కోరుతో ఆర్. కె. మీనన్, రాజన్‌లను ఓడించారు. బి. నట్టసె, డ్రాన్‌లు తహసిల్‌దార్, యం. కె. షాలను ఓడించారు. జి. మిశ్రా, నరేష్ కుమార్‌లు 6-2, 6-2 6-0 స్కోరుతో సుభాత్ సర్కార్, భగత్‌లను ఓడించారు. ప్రేంజిత్‌లాల్, జైదీప్ ముఖర్జీలు 6-1, 6-0, 6-0 స్కోరుతో అగార్వల్, చాబెలను ఓడించారు.

స్త్రీల సింగిల్సు: శ్రీమతి రత్నకాలె 6-3, 6-1 స్కోరుతో రాధ అయ్యంగార్‌ను ఓడించింది. కుమార్ సునన్‌దాస్ 6-1, 6-2 స్కోరుతో కుమారి పుష్పనాయర్‌ను ఓడించింది.

ఫైనల్సుకు విశాఖ స్టేట్ బ్యాంక్ చేరిక

విజయవాడ, డిసెంబరు 24

శ్రీ రామచంద్రరావు మెమోరియల్ క్రికెట్ పోటీలో విశాఖపట్నం స్టేట్‌బ్యాంక్ క్రికెట్ క్లబ్, 5 వికెట్ల ఆధిక్యతతో విజయవాడ నెస్సీ క్రికెట్ అసోసియేషన్ జట్టును ఓడించి ఫైనల్సుకు చేరుకున్నది. ఫైనల్సు పోటీలో విశాఖజట్టు, ఏబీసీ క్రికెట్ క్లబ్‌తో ఆడవలసివుంది.

స్కోరు వివరాలు.

నెస్సీ: 119 (సింగయ్య 23; రాధ గోపాల్ 65 పరుగులకు 5 వికెట్లు. మణి 26 పరుగులకు 5 వికెట్లు.)

స్టేట్ బ్యాంక్: 5 వికెట్లకు 122 పరుగులు (అడ్డాం27, సత్యదేవ్ 23 నాటౌట్, దేశికన్ 40 పరుగులకు 4 వికెట్లు.)

కాకినాడ క్రికెట్ క్లబ్ గెలుపు

కాకినాడ, డిసెంబరు 24

నిన్న ఇక్కడ జరిగిన తూర్పుగోదావరి జిల్లా క్రికెట్ లీగ్ పోటీలో కాకినాడ క్రికెట్ క్లబ్ 128 పరుగుల ఆధిక్యతతో ట్రెస్కాంటు క్లబ్‌ను ఓడించింది.

కాకినాడ క్రికెట్‌క్లబ్ 176 (బందూ 46, భావన్న 57, వి. వి. ఆర్. పంతులు 32 పరుగులకు 5 వికెట్లు, క్యాం 44 పరుగులకు 3 వికెట్లు) ట్రెస్కాంటు క్లబ్ 48 (వి. వి. ఆర్. పంతులు 20, భావన్న 12 పరుగులకు 6 వికెట్లు).

మరొక పోటీలో రాజమండ్రి మేయర్ మిల్సుజట్టు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జట్టును ఓడించింది.

నిజాం గోల్డ్‌కప్ ఫుట్‌బాల్ పోటీలు

హైద్రాబాద్, డిసెంబరు 24

నిజాం గోల్డ్‌కప్ ఫుట్‌బాల్ పోటీలు జనవరి రెండవ వారంనుండి ఇక్కడ ప్రారంభమవుతాయి.

బొంబాయి, పంజాబ్, మద్రాసు, కలకత్తాలకు చెందిన జట్టు పోటీలలో పాల్గొనవచ్చునని దావిస్తున్నారు.

మానికొండలో వాలీబాల్ పోటీలు

మానికొండ, డిసెంబరు 25

కృష్ణాజిల్లా, గన్నవరం తాలూకా మానికొండ గ్రామం యంగ్‌స్టర్స్‌క్లబ్ ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా జనవరి 10, 11, 12 తేదీలలో రాష్ట్ర స్థాయిలో వాలీబాల్ పోటీలు జరుగుతాయి.

పోటీలలో పాల్గొనదలచినవారు తమ ఎంట్రీలను జనవరి 5 వ తేదీ లోపల యంగ్‌స్టర్స్‌క్లబ్, మానికొండ, గన్నవరం తాలూకాకు పంపవలయును.

కృష్ణాజిల్లా బ్యాడ్మింటన్ పోటీలు

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా మానికొండ గ్రామంలో జనవరి 3, 4, 5 తేదీలలో గోగినేని రామమోహన రాయల్ బాడ్మింటన్ పోటీలు జరుగును. ఈ పోటీలలో పాల్గొనే అర్హత కృష్ణాజిల్లాలోని జట్లకు మాత్రమే వుంటుంది.

పోటీలలో పాల్గొనదలచినవారు తమ ఎంట్రీలను డిసెంబరు 27 వ తేదీలోపల, టోర్నమెంట్ కార్యదర్శికి పంపవలయును.

సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యాన నిర్వహింపబడుతున్న హాస్టళ్ళలోని విద్యార్థులు తమ పరిస్థితులు మరుగుపర్చాలని రాష్ట్రవ్యాపితంగా ఆందోళన ప్రారంభించారు.
(1) హైద్రాబాద్‌లోని హాస్టల్ విద్యార్థులు నిరాహారదీక్ష జరుపుతున్న దృశ్యం. (2) విద్యార్థులు పట్టణ వీధులలో ప్రదర్శనలు జరుపుతున్న దృశ్యం.

కార్మిక ఒప్పందాల అమలు ఆవశ్యకత

రాష్ట్రకార్మికమంత్రి ప్రసంగం

హైదరాబాదు, డిసెంబరు 24

కార్మికులకు సంబంధించిన ఒప్పందాలను, తీర్పులను త్వరితంగా అమలు జేయాల్సిన అవశ్యకత ఉన్నదని రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి నిన్న యిక్కడ కార్మిక శాఖ అధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

కార్మిక సమస్యలను పరిష్కరించడానికి గాను సాంప్రదాయ సిద్ధంగా అనుసరిస్తూన్న విధానాన్ని ప్రస్తుత పరిస్థితులలో మేళవించి సవరించాల్సిన అవసరాన్ని పరిస్థితులు కలుగజేస్తున్నాయని ఆయన అన్నారు.

తమ సమస్యల పరిష్కారానికి యజమానులు, కార్మికులు క్రమబద్ధమైన పద్ధతులపై ఆధారపడాల్సిన అవసరమున్నదని ఆయన చెప్పారు.

పరిశ్రమలలో క్రమశిక్షణా నిబంధనావళిని, ప్రవర్తనా నిబంధనావళిని చిత్తశుద్ధితో అమలు జరపాల్సిన అవశ్యకత ఉన్నదని అన్నారు.

వివిధ చట్టాలను అమలుజరిపే విషయంలో ఉభయులం పాత్రులమనే విషయాన్ని యజమానులు, కార్మికులు గుర్తించాలని శ్రీ నారాయణరెడ్డి చెప్పారు.

ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు తగ్గింపుకు విజ్ఞప్తి

హోం మంత్రికి పార్లమెంటు సభ్యుల మెమోరాండం

న్యూఢిల్లీ, డిసెంబరు 24

కేంద్ర ప్రభుత్వోద్యోగుల పదవీవిరమణ వయస్సును 58 సంవత్సరాలనుండి 55 కు కుదించివేయాల్సిందిగా ప్రతిపాదిస్తూ 42 మంది పార్లమెంటు సభ్యులు కేంద్ర హోంమంత్రికి ఒక సంయుక్త విజ్ఞప్తిని సమర్పించారు.

అసంఖ్యాకంగా సరాసరి రిక్రూట్ అయిన వారి మూలంగా ప్రమోషన్ లేకుండా ఉండిపోయిన వారికి ఈ విధంగా ప్రమోషన్‌లు ఇవ్వడం సాధ్యపడుతుందని ఆయనపిలు అభిప్రాయ పడ్డారు. ఈ దుర్యోగ సమస్యను కూడా కొంతవరకు తగ్గించగలదని వారన్నారు.

బృహత్ స్థాయిలో సరాసరి రిక్రూట్‌మెంట్లు చేయడం ఆపుజేయాలనీ, ప్రతి సంవత్సరం వచ్చే పర్మనెంటు పోస్టులకు మాత్రం కొద్దిశాతం సరాసరి రిక్రూటులు చేయవచ్చని వారు తెలియపరిచారు.

సరాసరిగా రిక్రూట్ అయినవారికి క్రింద ఉద్యోగాలనుండి వచ్చినవారికి కూడా ఉన్నత పదవి వచ్చే అవకాశం ఉండేటట్లుగా ఈసరాసరి రిక్రూట్లు శాతం ఉండాలి. వివిధ శాఖలలో ప్రస్తుతం ఉన్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని శాతాన్ని నిర్ణయించాలి అని ఎం. పి. లు తాము సమర్పించిన పత్రంలో పేర్కొన్నారు.

యువకుల్ని వివిధ స్థాయి సర్వీసులలో పెట్టేందుకు సరాసరి రిక్రూట్‌మెంటు చాలా అవసరమని వారు అంగీకరించారు.

ఎన్నికల ప్రవర్తనా నిబంధనావళి

బీహారులోని రాజకీయపార్టీల ఆమోదం

పాట్నా, డిసెంబరు 24

బీహారు మధ్యంతర ఎన్నికలలో ఏయే అంశాల ప్రవర్తనా నిబంధనావళిని పాటించడానికి రాజకీయ పార్టీలన్నీ ఆమోదించాయి. సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ చొరవ ఫలితంగా యీ ఒప్పందం కుదిరింది.

ఎన్నికల ప్రచారంలో పిల్లలను వినియోగించరాదనీ, హింసాపాల్పడరాదనీ, ప్రతిపక్ష అభ్యర్థుల వ్యక్తిగత నిందాప్రచారానికి పూనుకోరాదనీ ఆ నిబంధనావళిలో పేర్కొనబడింది.

వోట్ల సంపాదనకు తప్పుడు వాగ్దానాలు చెయ్యరాదనీ, దుష్టపద్ధతులను అవలంబించరాదనీ అంగీకరించారు.

కులం, మతం, భాషా ప్రాతిపదికపైన వేర్పాటువాదాలు కలిగించే పద్ధతులను చేపట్టరాదనీ కూడా అంగీకరించారు.

తండీసూర్, డిసెంబరు 24

నక్సల్‌బరీవాదులు తన రాష్ట్రంలో చురుకుగా లేరని పంజాబ్ గవర్నర్ శ్రీ డి. పి. పావతే నేడిక్కడ చెప్పారు.

అయితే ఇటీవల జరిగిన విద్యార్థి ఆందోళనలో ఒకటి, రెండు కేసులలో కొందరు నక్సల్‌బరీవాదులకు పాత్ర వుందని ఇక్కడ పత్రికాగోష్ఠిలో చెప్పారు.

విద్యార్థుల ఆందోళన నక్సల్‌బరీ వాదుల కార్యకలాపాలవలనమాత్రమే జరిగింది కాదని చెప్పారు.

పాక్‌లో నిషేధాజ్ఞల తొలగింపు

ప్రజానీకం భాతరుచేయని ఫలితం

రావల్పిండి, డిసెంబరు 25

రావల్పిండి, కరాచీలలో అన్ని రాజకీయ ప్రదర్శనలపైన విధించిన నిషేధాలను పాక్ ప్రభుత్వం మొన్న తొలగించింది.

ప్రభుత్వం విధించిన ఈ నిషేధాజ్ఞలను ప్రదర్శకులు ఏమాత్రం భాతరు చేయనందువల్ల తొలగించడం జరిగిందని అభిజ్ఞ వర్గాలవారు చెప్పారు.

బహుశా అంతకుమించి ప్రజలు ఒక చోట కూడరాదని యింతకుముందు విధించిన ఆంక్షలను పైకం ఉపసంహరించినట్లు ప్రభుత్వం జారీచేసిన ప్రకటన పేర్కొన్నది.

అయితే ఇకముందు ప్రదర్శనలు జరపరో స్పష్టం చేశారు.

తుదివరకూ పోరాటం.

లాహోర్, డిసెంబరు 25

పాక్ ప్రజానీకం రాజకీయ స్వాతంత్ర్యాన్ని ప్రాథమిక హక్కులనూ సాధించుకొనే వరకూ ప్రస్తుత పోరాటం కొనసాగి తీరుతుందని తూర్పు పాకిస్తాన్ మాజీ గవర్నరు లెఫ్టినెంట్ జనరల్ అక్బాఖాన్ నిన్న లాహోర్‌లో స్పష్టం చేశారు.

అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందానికి 84 దేశాల ఆమోదం:

అంతర్జాతీయ అణుశక్తి కమిషన్ వెల్లడి

వియన్నా, డిసెంబరు 25

అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందంపై ఈ నెల మధ్యకాలంనాటికి 84 దేశాలు సంతకాలు చేశాయని అంతర్జాతీయ అణుశక్తి కమిషన్ నిన్న యిక్కడ వెల్లడించింది.

ఈ 84 దేశాల్లో ఇంతవరకూ 4 దేశాలు మాత్రమే తమ తమ జాతీయ శాసనసభల్లో ఈ ఒప్పందాన్ని ఆమోదించ చేశాయని తెలిపింది.

బ్రిటన్, డెన్మార్కు, ఐర్లాండ్, నైజీరియా దేశాలు అణ్వస్త్ర వ్యాప్తినిరోధ ఒప్పందాన్ని తమ తమ పార్లమెంటులచే ఆమోదింపజేశాయి.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందాన్ని ఐ.రా.స సర్వప్రతినిధిసభ జూన్ 12 వతేదీన ఆమోదించింది. ఈ ఒప్పందంపై దీనిని రూపొందించిన సోవియట్ యూనియన్, అమెరికా, బ్రిటన్‌లు జూలై 1 వ తేదీన సంతకాలు చేశాయి. మిగిలిన దేశాలు పై మూడు అగ్రరాజ్యాల రాజధాని నగరాలలో ఈ ఒప్పందంపై సంతకాలు చేశాయి.

సహకారసంస్థలద్వారా రు. 50 కోట్లు రుణాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 24

సహకారసంస్థల ద్వారా వ్యవసాయదారులకు ఇచ్చిన పదహేనులు 50 కోట్ల రూపాయల వరకు ఉన్నాయని నేటి రాజ్యసభలో అర్థికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ కె. సి. పంత్ తెలియపరిచారు.

కొందరు రాజకీయ వేత్తలు, పలువురికి అన్నారు.

గలవారు మాత్రమే అధనాన్ని రైతులపేరుతో పొందుతున్నారని నమ్మదు చేసిన విమర్శను మంత్రి తిరస్కరించారు. కొంత ధనం అవసరం లేనివారికి వారి చేతుల్లోకి వెడుతున్నప్పుడు అధనమంతా అపద్ధంగా దుర్వినియోగం జరుపబడడం లేదని ఆయన అన్నారు.

దుర్వినియోగం జరుపబడడం లేదని ఆయన అన్నారు.



1. సోవియట్ యూనియన్‌లో అంటువ్యాధులు అదుపులోనికి తెచ్చుట — వి. ఝాన్సోవ్ 0 55
2. చక్షువు జగద్భక్షువు — యస్. వాసిలోవ్ 0-90
3. గతితార్కిక భౌతికవాదం (సంగ్రహ పాఠం) — వి. పొదాపెట్నిక్ — డి. యాకోవ్‌లేవ్ 2-00
4. సోషలిస్టుజమాజపు అర్థికప్రగతి — ఎం. మకరోవా 1-70
5. సామ్రాజ్యవాదం పెట్టుబడిదారీ విధానపు అత్యున్నతదశ — వి. ఐ. లెనిన్ 1-00
6. సోషలిజం ఊహాజనితమూ శాస్త్రీయం — ఎంగెల్స్ 0-75
7. నాస్మృతిపథంలో లెనిన్ — క్లారాజెట్కిన్ 0-50
8. మార్క్సిస్టు తత్వశాస్త్రము — వి. అవనాసియేవ్ 5-00

పోస్టేజి అదనం — ప్రతులకు

విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, (పిలూరురోడ్) విజయవాడ-2
విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజార్, హైద్రాబాద్

ADMARK

వయోజన విద్యకు అధిక ప్రాధాన్యత

ఇవ్వాల్సిందిగా అఖిల భారత వయోజన విద్యా మహాసభ విజ్ఞప్తి

పుదుచ్చేరి, డిసెంబరు 24

జాతీయ స్థాయిలో వయోజన విద్యా విధానాన్ని అభివృద్ధిపరచేందుకు హెచ్చు శ్రద్ధను కేంద్రీకరించి తగు వనరులను సమీకరించాల్సిందిగా అఖిలభారత వయోజన విద్యా 22 వ మహాసభ నేడు పిలుపు నిచ్చింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, స్థానిక అధికారులకు మహాసభపై విజ్ఞప్తి గావించింది. నాల్గవ ప్రణాళికలో వయోజన విద్యకు తగు నిధులు కేటాయించాల్సిందిగా కేంద్రానికి, ప్రణాళికా సంఘానికి విజ్ఞప్తి చేసింది.

రెండు రోజులపాటు ఈ మహాసభ రిగిన అనంతరం తీర్మానాలు ఆమోదిస్తూ, దేశంలో నిరక్షరాస్యతవల్ల అత్యధిక ప్రాధాన్యతనిచ్చి సాధ్యమైనంత త్వరలో దాన్ని నిర్మూలించేందుకు గాను అభివృద్ధి పథకాలలో ప్రాధాన్యత నివ్వాలని పేర్కొంది.

వయోజన విద్యా రంగానికి సంబంధించి భారతదేశంలోని విశ్వవిద్యాలయాలు ఎట్టి ప్రధానపాత్ర వహించక పోవటంపట్ల మహాసభ విచారాన్ని వ్యక్తపరచింది.

వయోజన విద్యనుమాత్రం వారు తమ పరిధులోకి తీసుకొని కృషి చేయాలని విజ్ఞప్తి చేసింది.

నిరక్షరాస్యులైన కార్మికులను, ఉద్యోగులను అక్షరాస్యులను గావించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి, అని మరొక తీర్మానంలో వారు పేర్కొన్నారు. గాంధీ శతజయంతి ఉత్సవాలను "అక్షరాస్యతా సంవత్సరం" గా కూడా ప్రభుత్వ, ప్రైవేటు వయోజన విద్యాసంస్థలు పరిగణించాలని నిర్ణయించారు.

సంటుంబ నియంత్రణా ప్రచారాన్ని, వయోజన విద్యాకోర్సులు బలపర్చాలనీ, దేశంలో వయోజన విద్యా ఉద్యమానికి, ట్రేడ్ యూనియన్ ఉద్యమానికి మధ్య సన్నిహిత సంబంధాలు నెలకొల్పాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

ఏలోర్‌పూర్ జిల్లాలోని స్వాతంత్ర్య యోధులు బాబా యోగాసింగ్ ఇటీవల మృతి చెందారు.

ఇండిపెండెంట్లకు బీహార్ కమ్యూనిస్టు పార్టీ మద్దతు

పాట్నా, డిసెంబరు 24

బీహార్‌లో రాబోయే మధ్యంతర ఎన్నికలలో ప్రగతి శీల భావాలగల ఇండిపెండెంటు అభ్యర్థులను బలపర్చాలని బీహార్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ నిర్ణయించింది.

ఈ విధమైన నిర్ణయం రాష్ట్రపార్టీ కార్యవర్గ సమావేశంలో తీసుకోబడింది. మరొక 33 మంది పార్టీ అభ్యర్థుల పేర్లు ప్రకటింపబడ్డాయి. ఇప్పటివరకు పార్టీ 137 మంది అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. మరో 30 మంది పేర్లను కొద్దిరోజుల్లో ప్రకటిస్తుందని పత్రికా ప్రకటన తెలియచ్చింది.

కమ్యూనిస్టులతో కార్యక్రమ ప్రాతిపదికపై ఐక్యసంఘటనను ఏర్పాటుకు మూడుపార్టీల తిరస్కారంవల్ల కార్యవర్గం విచారాన్ని వ్యక్తం పరిచింది.

ఈ మూడు పార్టీల కలయిక కాంగ్రెస్ ఇతర అభివృద్ధి నిరోధకులతో పోరాడేందుకు కాక, కమ్యూనిస్టులపై దెబ్బ తీసేందుకు ఏర్పడిందని రాష్ట్ర కార్యవర్గం విచారాన్ని ప్రకటించింది.

భారత్ నేపాల్ దేశాల చర్చలు

సహాయ పథకాలపై

న్యూఢిల్లీ, డిసెంబరు 24

1970 నుండి ప్రారంభమయ్యే అయిదు సంవత్సరాల ప్రణాళికకు కావలసిన అవసరాలను దర్శించేందుకు నేడు ఇక్కడ భారత్ నేపాల్ అధికారుల మధ్య చర్చలు ప్రారంభమైనాయి.

1966 నుండి భారత్ చేసిన సాయంవల్ల నేపాల్ అభివృద్ధిలో వచ్చిన మార్పులనుకూడా ఈ సమావేశం సమీక్షిస్తుంది.



విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: వేములపల్లి శ్రీకృష్ణ. ముద్రణ: స్వతంత్ర అర్టుప్రింటర్స్, విజయవాడ-4.